

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం 11 మార్చి 2026
పేజీలు 16

చిత్తూరు జిల్లాలోని గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్నది. ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి ఎటువంటి నోటిఫికేషన్ వెలువడలేదు. దీంతో గ్రామ పంచాయతీలు ప్రత్యేక పాలన దిశగా అడుగులు పడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 697 గ్రామపంచాయతీలు, రెవెన్యూ గ్రామాలు 823.. వీటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రస్తుత సర్పంచులనే ఇన్చార్జీలుగా నియమిస్తుందా.. లేక ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగిస్తుందా.. అన్నదానిపై సస్పెన్స్ నెలకొంది. మరో పక్క పాత రిజర్వేషన్లతో ఎన్నికలను నిర్వహిస్తారా లేక రిజర్వేషన్లను మార్చి నిర్వహిస్తారా అన్నదానిపై కూడా చర్చ జరుగుతోంది. దీనిపై కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# ముంచుకొస్తున్న గడువు

## ఊసేలేని ఎన్నికల నోటిఫికేషన్..




2 లో

- గ్రామాల్లో ప్రత్యేక పాలన తప్పదా..
- ఏప్రిల్ 2వ తేదీతో పదవులు క్లోజ్..
- చిత్తూరు జిల్లాలో 697 పంచాయతీలు..
- జూన్ తర్వాతే పంచాయతీల ఎన్నికలు
- స్పెషలాఫీసర్ల నియామకానికి కసరత్తు..
- రిజర్వేషన్ల ఖరారుకు.. సమయం పట్టే అవకాశం..
- తొలుత పరిషత్.. పోరుకే కూటమి శ్రేణుల మొగ్గు

చిత్తూరు జిల్లా వి.కోట పల్లెల్లో త్వరలో ప్రత్యేకాది , కారుల పాలన రానుంది. సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది. నిబంధనల ప్రకారం ఆలోపే ఎన్నికలు నిర్వహించాలి.కానీ బీసీ రిజర్వేషన్ల ఖరారు, డెడికేటెడ్ కమిషనర్ నివేదిక తదితర సాంకేతిక, న్యాయపరమైన అంశాల నేప థ్యంలో.. జూన్ తర్వాతే స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరిగే వరకూ గ్రామ పంచాయతీల పాలనను ప్రత్యేకాధికారులకు అప్పగించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఉమ్మ జిల్లాలోని 31 మండలాల పరిధిలో మొత్తం 697 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.రెవెన్యూ గ్రామాలు 823 ఆయా పంచాయతీల్లో ఎంపీడీవో, ఈవోపీఆర్డీలు, తహసీల్దార్లు, ఇతర మండలస్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించను న్నారు. ఒక్కో అధికారికి రెండు, మూడు లేదా ఆపైగా పంచాయతీల బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

స్పెషల్ కరస్పాండెంట్, మేజర్‌న్యూస్



8 లో..

ముత్యాలమ్మ జాతరకు
## ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



4 లో

## చెదిరిన చెరువు కళ..!

చెరువు..అధికారుల ఆదరణ కరువు..?
చెరువు చిక్కిపోతే రైతుకు కన్నీటి వరదే.!!



8 లో

బీసీలకు చట్టసభల్లో
## యాభై శాతం రిజర్వేషన్ కల్పించాలి

రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

అందరి సహకారంతోనే
## చిత్తూరు అభివృద్ధి



వివరాలు 5 లో..

మేయర్ ఎస్ అముద అధ్యక్షతన నగరపాలక కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు అజెండా, టేబుల్ అజెండా అంశాలపై చర్చించి ఆమోదం

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

మహిళా సాధికారతకు రాస్ సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే ఆరణి

4 లో






# దందా వెనుక దాదాలు ఎవరు?

- నగరపాలక సంస్థ అద్దె దుకాణాల్లో దళారుల చేతివాటం..
- ప్రభుత్వం మారిన నేటికీ పెత్తనం మాది.. అన్న ధీమాలో కొందరు వైసిపి దాదాలు..
- పరోక్షంగా వారికి సహకరిస్తున్న అధికార కూటమి నాయకులు
- మాకు ఇచ్చేది ఇచ్చేస్తే సర్దుకుపోతాం అనే నానుడిలో కొందరు సిబ్బంది
- లక్షల్లో నగరపాలక సంస్థ ఆదాయానికి గండి..

2 లో..

# ముంచుకొస్తున్న గడువు..

**ఆలస్యానికి కారణాలు**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముందు ప్రధానంగా బీసీ రిజర్వేషన్ల అంశం కొలిక్కి రావాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది.సుప్రీంకోర్టు మార్గదర్శకాలు (ట్రిపుల్ టెస్ట్) ప్రకారం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ను నియమించింది.ఈ కమిషన్ 45 రోజుల్లో నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాత బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి కనీసం మరో రెండు నెలలు పడుతుంది. వీటికితోడు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నీలం సాహ్ని పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. కొత్త ఎస్ఈసీగా రిటైర్డ్ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ను నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలన్నీ పూర్తయ్యే సరికి జూన్ దాటే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఎన్నికలపై ఆసక్తికర చర్చ**

ఎన్నికల నిర్వహణపై కూటమి పార్టీల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ముందుగా పార్టీ గుర్తులు లేకుండా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే..గ్రామాల్లో సహజంగానే వర్గాలు ఏర్పడతాయి.ఈ వర్గపోరు ప్రభావం..ఆ తర్వాత జరిగే మండల,జిల్లా పరిషత్ (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఎన్నికలపై పడే ప్రమాదం ఉందని జిల్లా నేతలు భావిస్తున్నారు.అలాకాకుండా, ముందుగా పార్టీ గుర్తుల మీద జరిగే పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే.. కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి పూర్తిస్థాయిలో స్థానాలు కైవసం చేసుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.స్థానికంగా ఉన్న మండలస్థాయి కూటమి నాయకులు,కార్యకర్తలు ముందుగా పరిషత్ ఎన్నికలకే మొగ్గు చూపుతున్నారు.ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడమే శ్రేయస్కరమని జిల్లా కూటమి ముఖ్యనేతలు సైతం భావిస్తున్నట్లు సమాచారం.

**జాబితాపై తర్జన భర్జన**

ప్రత్యేకాధికారులుగా గెజిటెడ్ అధికారులతోపాటు నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పేర్లను జిల్లా అధికారులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. తహసీల్దార్లు,మండల పరిషత్ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ సహాయ ఇంజినీర్లు,సమగ్ర శిశు అభివృద్ధి సేవా సంస్థ (ఐసీడీఎస్) సూపర్ వైజర్లు, మండల విద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, పశు వైద్యాధికారులు,ఆరోగ్య శాఖ సూపర్ వైజర్లు, ఉద్యాన శాఖ అధికారులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, ఉప తహసీల్దార్ల పేర్లతో జాబితాను తయారు చేస్తున్నట్లు సమాచారం. ప్రత్యేకాధికారులుగా గెజిటెడ్ అధికారులనేనియమించాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్ల పేర్లను జాబితాలో నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకాధికారుల కొరత నెలకొన్న నేపథ్యంలో చిన్న పంచాయతీల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లను ప్రత్యేకాధికారులుగా నియమించుకోవచ్చునని ప్రభుత్వం సూచించడంతో ఆ మేరకు మళ్లీ జాబితాను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. మండల కేంద్రాలకు జిల్లా స్థాయి అధికారిని, మేజర్ గ్రామ పంచాయతీలకు తహసీల్దార్లను, పెద్ద జనాభాగల ఇతర పంచాయతీలకు ఎంపీడీవోలను, ఆ తర్వాత జనాభా ప్రాతిపాదికన డిప్యూటీ తహసీల్దార్లను, మండల పంచాయతీ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించనున్నారు. ఒకవేళ ప్రత్యేకాధికారుల కొరత వస్తే.. రెండు, మూడు పంచాయతీల బాధ్యతలను ఒక్కరికే అప్పజెప్పే ఏ ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

# దందా వెనుక దాదాలు ఎవరు!..



**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లోని అద్దె దుకాణాలు పూర్తిగా అవినీతి మయంలో మునిగిపోయింది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న దుకాణాలకు సంబంధించి టెండర్ల ద్వారా దుకాణాలను దక్కించుకున్న వారు ఆ దుకాణాలను వారు నడపకుండా ఇతరులకు దళారుల ద్వారా ఇతరులకు అధిక ధరలకు అద్దెకు ఇవ్వడం నగరపాలక సంస్థకు నెలసరి చెల్లించవలసిన బాడుగకు మూడు రేట్లు అద్దెను నిర్ణయించి నగరపాలక సంస్థ ఆదాయాన్ని గండి కొడుతున్నారు. దీనిపై నేటి దినపత్రిక సూర్య గతవారం వారికి లక్షలు నగరపాలక కు పైసలు అన్న శీర్షికతో వార్తలు ప్రచురించడం జరిగింది. అయినా దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం తో దళారుల దందా నేటికీ కొనసాగుతూనే ఉంది.



నగరపాలక సంస్థకు సంబంధించి ఏ ఎస్ ఎం కాంప్లెక్స్ తో పాటు ఎమ్మెస్సార్ మున్సిపల్ కాంప్లెక్స్, స్థానిక గురునాథ థియేటర్ ఎదుట గల మున్సిపల్ కాంప్లెక్స్, గిరిపేట పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న కాంప్లెక్స్ అలాగే కొంగారెడ్డిపల్లి కూరగాయల మార్కెట్ కు సంబంధించిన మున్సిపల్ కాంప్లెక్స్ లలో దుకాణాలు కొనసాగుతున్నాయి. ఈ దుకాణాలను గత ప్రభుత్వంలో వైసిపి కి చెందిన కొంతమంది చోటా నాయకులు తో పాటు బడా నాయకులు నిబంధన మేరకు కాకుండా వారి అధికార బలంతో దక్కించుకున్నారు. అంతేకాకుండా 2014 -19 సంవత్స రంలో కూడా అప్పటి అధికార ప్రభుత్వ నాయకులు సైతం ఇదే విధానంతో దుకాణాలను దక్కించుకొని లక్షల రూపాయల సొంత ఆదాయాన్ని నగరపాలక సంస్థ దుకాణాలలో సంపాదించుకుంటున్నారు. అధికారం తమదైతే ఎంతటి అరాచకమైన చేయొచ్చు అన్న ధీమాతో ఎవరికి వారు అందిన కాడికి అందినంత దోచుకున్నారు. ఈ దందాను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అప్పటి అధికారులు మిన్నకుండికపోవడంతో అద్దె రూపంలో నగరపాలక సంస్థకు అప్పటినుండి ఇప్పటివరకు సుమారు రెండు కోట్ల రూపాయల ఆదాయం మొండి బకాయిల రూపంలో నిలిచిపోయింది. అయితే గత ప్రభుత్వం మారిన ఆ అధికార పార్టీకి చెందిన చోట బడా నాయకుల దుకాణాలపై ఎలాంటి చర్య కూడా ఇప్పటికి తీసుకోకపోవడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా అవినీతి దందా కొనసాగుతూనే ఉంది. అలాగే ప్రస్తుత అధికార కూటమికి చెందిన కొంతమంది నాయకులు గత ప్రభుత్వంలోని రాజకీయ నాయకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు ఉండడంతో వారి ఆటలు అడ్డుకునే అధికారం అధికార యంత్రాంగానికి లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి నగరం లో సుమారు 150 దుకాణాలలో అత్యధికంగా దళారుల ఆధిపత్యమే కొనసాగుతోంది. ఇందులో సింహభాగం గత ప్రభుత్వంలోని చోటా నాయకులు అయితే అందుకు ముందు అధికారంలో ఉన్న వారికి సంబంధించిన దుకాణాలు కూడా ఉన్నాయి. ఈ దుకాణాలలో అధికంగా సుమారు 20 సంవత్సరాల పాటు కొనసాగుతున్న దుకాణాలు కూడా ఉన్నాయి. నగరపాలక సంస్థ కు వేల రూపాయలలో గుడ్ విల్ కట్టి దళారుల తో కలిసి ఇతరులకు ఇచ్చిన వారి వద్ద నుండి లక్షల రూపాయల్లో అడ్వాన్సులను పొందినవారు 90% ఉండడం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అలాగే నగరపాలక సంస్థకు ప్రతి దుకాణానికి ?2,000 నుండి 6000 రూపాయల వరకు అద్దెను చెల్లించి ప్రస్తుతం దుకాణాలలో వ్యాపారాలు చేస్తున్న వారి నుండి పదివేల రూపాయల నుండి 25వేల రూపాయల వరకు అధిక అద్దెను సైతం వసూలు చేసుకుంటు న్నారు. నగరపాలక సంస్థకు దుకాణాల ద్వారా కోట్ల రూపాయలు అద్దె వసూలు కావలసి ఉండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అలాగే కమిష నర్ నేతృత్వంలో సంబంధిత శాఖ అధికారులు మొండి బకాయిలపై కొరడా దులిపించి వసూళ్లకు చర్యలు చేపట్టినా ఏమాత్రం ఈ దళారులు అదరక బెదరక నేటికీ తమ పలుకుబడితో నగరపాలక సంస్థకు చెల్లించవలసిన నగదును చెల్లించకుండా దర్జాగా తిరుగుతుండడం విశేషం. ఈ అవినీతి దందా వెనక ఉన్న నాయకుల పూర్తి వివరాలను నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో క్లుప్తంగా పాఠకుల ముందుకు తీసుకురానున్నది.



## ఆకట్టుకున్న విమెట్రీ మహత్యం

### - విద్యార్థులను అభినందించిన విసి వి.ఉమ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఆంగ్ల శాఖకు చెందిన ఎంఏ ఇంగ్లీష్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు విమెట్రీ మహత్యం అనే ద్విభాషా కవితాత్మక ఆకట్టుకునేలా ప్రదర్శించారు. ఇందులోని ప్రదర్శన పాత్రలు నారీస్వరాలు. మొల్ల, వెంగమాంబ, మాయా యాంజలో, కవితా సిన్హా, జయప్రభ, విమల, శిలా, లోలిత, సావిత్రి, పార్వతి, అంజన లాంటి అనేక కవయత్రుల స్వరాలు తెలుగు ఆంగ్ల భాషల్లో వినిపించారు. స్త్రీలకు సంబంధించిన అనేక విషయాలను వీరి కవితల ద్వారా ఎలా ప్రతిబింబించారో చూపుతూ వారి స్వరాలలోని బాధ, ధిక్కారము, శక్తి, ఉద్యమ స్ఫూర్తితో 14 మంది విద్యార్థినులు చక్కగా ప్రదర్శించారు. మంగళవారం సంగీత మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య వి.ఉమ పాల్గొని విద్యార్థులను అధ్యాపకులను కళాకారులను అభినందించారు. ఇందులో డీన్ ఆచార్య సి.వాణి, అమెరికాకు చెందిన యాంజిలా సూజన్, ఆంగ్ల శాఖ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ - సీఐ మురళీకృష్ణ



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండూరు పంచాయతీ నందు మంగళవారం సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. తడ ఎస్సై కె కొండప్ప నాయుడు, సూళ్లూరుపేట ఎస్సై అజయ్ కుమార్, సూళ్లూరుపేట ఎస్సై 2 సుబ్రహ్మణ్యం రాజు, శ్రీహరికోట ఎస్సై నాగబాబు మరియు సర్కిల్ సిబ్బంది ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొని కొండూరు పరిసర ప్రాంతాల్లోని కంపెనీలలో పని చేస్తూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న కార్మికులతో పోలీసులు సమావేశమై శాంతి భద్రతలను పాటించాలని ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కార్మికులు తమ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్మికులు మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ఎం మురళీకృష్ణ తెలిపారు. అనంతరం డ్రోన్ కెమెరాను ఉపయోగించి అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేశారు.



# గ్రౌండ్ వాటర్ ఐడెంటిఫికేషన్ కోసం బోర్వెల్

**-విద్యార్థులకు ఫీల్డ్ నాలెడ్జ్, పరిశోధలపై అవగాహన**

**-ఎస్వీయూలో సాయిల్, రాక్ ఫార్మేషన్, నీటిలభ్యతపై బోర్వెల్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, ఎస్వీయూ జియాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఎస్వీయూలో కేంద్ర జియాలజిస్ట్ బృందం జియో ఫిజికల్ సర్వేలో భాగంగా గతంలో యాక్యుఫర్ మ్యాపింగ్ సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా వర్సిటీలోని నేచురల్ సైన్స్ భవనం సమీపంలో 650 అడుగుల మేర బోర్వెల్ వేయాలని నిర్ణయించింది. వర్సిటీ అధికారుల సహకారంతో మంగళవారం సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు బృందం సర్వే నిర్వహించిన ప్రాంతంలో బోర్ వేశారు. బోర్వెల్ వేస్తున్న సమయంలో ప్రతి 15 అడుగులకు సాయిల్ మార్పు, నీటిలభ్యత శాతం, రాక్ ఫార్మేషన్ గమనించి శ్యాంపిల్స్ ను సేకరించారు. పలు రకాల సాయిల్స్ ను గుర్తించి సేకరించిన శ్యాంపిల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోర్వెల్ వేస్తున్న ప్రాంతాన్ని వీసీ టాటా నర్సింగ రావు, రెక్టార్ అప్పారావు సందర్శించి వర్సిటీలో నీటి లభ్యత, సాయిల్స్ రకాలపై జియాలజీ విభాగపు అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లడుతూ జియో ఫిజికల్ సర్వేలో భాగంగా వర్సిటీలో సెంట్రల్ వాటర్ బోర్డు బోర్వెల్ ను వేయడం జరిగిందన్నారు. గ్రౌండ్ వాటర్ ఐడెంటిఫికేషన్, భూమిలోని సాయిల్స్ రకాలు, రాక్ ఫార్మేషన్పై, నీటి అవశేషాలపై జియాలజీ విభాగం విద్యార్థులకు అవగాహన కలగడంతో పాటు వాటిపై పరిశోధనలకు చేసేందుకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జియాలజీ హెడ్ ప్రొఫెసర్ మధు, ప్రొఫెసర్ సురేష్, ప్రొఫెసర్ గోపినాయక్, డాక్టర్ బలరామ్, డాక్టర్ శంకర్, డాక్టర్ సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలి



**గుడిపాల, మేనేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని గుడిపాల ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి తెలిపారు. గుడిపాల మండలంలో అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శిరీష, ఎస్సై రామ్మోహన్, సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా సచివాలయ సిబ్బంది, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా రెవెన్యూ కార్యాలయానికి తెలియజేస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో శిరీష మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. గ్రామస్థాయిలో కొంతమంది సరైన సమాచారం లేక పథకాల నుంచి దూరమవుతున్నారని, అలాంటి పరిస్థితులు రాకుండా సచివాలయ సిబ్బంది ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. మండల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఈసీఈ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వర్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వీసీ టాటా నర్సింగరావును కలిసి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ గత మూడు వారాలుగా సామాజిక మాధ్యమాలలో ప్రొఫెసర్ ఉమామహేశ్వర్ రెడ్డి అల్జీరియా దేశంలోని రిలిజానే యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు అబ్దుల్ హదీ నమూనే పేరుమీద ప్రచురితమైన ఒక పరిశోధన వ్యాసాన్ని పూర్తిగా కాపీ చేసి తన పేరుమీద ప్రచురించుకున్నాడనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే యూనివర్సిటీకి, యూజీసీకి ఫిర్యాదులు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఐ రాష్ట్ర యూనివర్సిటీల కోకన్వీనర్ అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, యూనివర్సిటీ కార్యదర్శి నరసన్న, నాయకులు షేక్షా, మహేష్ బాబు, చరణ్, నాగరాజు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించండి



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మండలంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలకు గ్రామస్తులు సహకరిం చాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ ,డిప్యూటీ, ఎంపీడీవో శారదా దేవి తెలిపారు. ముత్తుకూరు, కరసన పల్లి రాజు పల్లి గ్రామపంచాయతీలలో డిప్యూటీ ఎంపీడీవో,పెద్దపంజాణి, కోగిలేరు, కొలత్తూరు, వీరపల్లి ,రాయలపేట నాగిరెడ్డిపల్లి, పెదకాపల్లి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పనులను ఎంపీడీవో బాలాజీ మంగళవారం తనిఖీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 16959 హౌస్ హోల్డ్స్ సర్వే చేయడం జరిగింది. 1127 హౌస్ హోల్డ్స్ సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. సచివాలయ ఉద్యోగులందరూ ఈ సర్వేలను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బందికి గ్రామస్తులు వారి వివరాలను అందజేసి హౌస్ హోల్డ్ సర్వే పూర్తి చేయటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు బీరువా వితరణ



**విజయపురం మేజర్ న్యూస్** మండలం లోని శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు గా పనిచే స్తున్న దొమ్మరాజు వెశీకమరాజు బీరు వాను వితరణగా మంగళవారం ఏం ఈ వో హరిప్రసాద్ వర్మకు అంద జేశారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాలు పెంపుదలకు ప్రధానోపాధ్యాయులు వెశీకమరాజు చేస్తున్న కృషి ప్రశంసనియమని ఏంఈవో హరిప్రసాద్ వర్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షులు జ్యోతి లక్ష్మి సూరలక్ష్మి, సురేష్, సుబ్రహ్మణ్యం, పయనిబాబు, సుజాత పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పక్షోత్సవాలు



**గూడూరు, మేజర్‌న్యూస్** అంగన్‌వాడి పాఠశాలల్లో పరిశభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమావతి తెలిపారు. మంగళవారం ఉదయం కార్యక్రమంలో భాగంగా గూడూరు ప్రాజెక్టు పరిధిలోని విందూరు హెచ్‌డబ్ల్యు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను సమావేశపరిచి పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ శుభ్రత మన బాధ్యత – ఆరోగ్యం మన హక్కు. అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటిని మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, శుభ్రం చేసుకోవాలని, నిల్వ ఉంచిన ఆహారపదార్థాలు, తినకూడదు, అలాగే పిల్లల పట్ల శ్రద్ధ వహించి శుభ్రమైన వాతావరణంలో పెరిగేలా కృషి చేయాలని వివారించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, ఆశ కార్యకర్త , సహాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ కాలనీలో ఇళ్ల పట్టాలను అమ్ముకున్నారు

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు**

**- విచారణ చేసి దోషులను శిక్షించాలి**





**రొంపిచెర్ల–మేజర్ న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని లక్ష్మీనారాయణ కాలనీలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను కొందరు అమ్ముకున్నారని మండల టీడీపీ నాయకుడు దొరబాబు నాయుడు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలకు గత టీడీపీ, వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో సర్వే నెంబరు 1605/1, 1606/2 లో సుమారు 172 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. అయితే ఇళ్ల పట్టాల పంపిణీలో స్థానిక ప్రజాప్రతినిధులు సుమారు 100 ఇళ్ల పట్టాలను కాజేసి, ఇతరులకు అమ్ముకున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు 20 నెలల కాలంలో ఐదు సార్లు ఫిర్యాదు చేశామన్నారు. ప్రజాప్రతినిధులు ఇళ్ల పట్టాల స్థానంలో కార్డులలో అడ్రస్ లు వ్రాసి పేదలకు ఇచ్చి భారీగా నిధులు వసూలు చేశారని తెలిపారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పిన ప్రజాప్రతినిధి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా టీడీపీ లోకి వచ్చి తన ఆస్తులను కాపాడు కుంటున్నారని ఆరోపిం చారు. నా భార్య పేరుతో ఇచ్చినటువంటి ఇంటి పట్టాను కూడా విక్రయించారని చెప్పారు. ఇళ్లపట్టాల దుర్వినియోగం పై ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్ కుమార్ కు కూడా ఫిర్యాదు చేసిన ఎలాంటి లాభం లేదన్నారు. విచారణ జరిపి రెండు ఇళ్ల పట్టాలను ఇవ్వలేదని గుర్తించి వాటికి నోటీసు బోర్డులను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సమగ్రంగా విచారణ జరిపితే వాస్తవాలు బయటికి వస్తాయని అన్నారు. లక్ష్మీనారాయణ కాలనీలో జరిగిన ఇళ్ల పట్టాల దుర్వినియోగంపై ఫిర్యాదు చేస్తే నీ అంతు చూస్తాం అని కొందరు బెదిరిస్తున్నారని విలపించారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. న్యాయం జరగకపోతే సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.

# తాతల భూములను మాయం చేశారు..

**- న్యాయం చేయండి.. లేకుంటే ఆత్మహత్యే శరణ్యం - తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు**



**రొంపిచెర్ల–మేజర్ న్యూస్:** మా తాతల కాలం నాటి భూములను రెవెన్యూ రికార్డుల లో కొందరు అక్రమంగా మాయం చేశారని ఆరోపిస్తూ బాధితులు మంగళవారం రొంపిచెర్ల తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని చిచ్చిలివారి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరపల్లి గ్రామానికి చెందిన కల్పన, స్వాతి, కీర్తి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. బాధితుల వివరాల ప్రకారం.. కుమ్మరపల్లి గ్రామానికి చెందిన మూరే బోడి రెడ్డి, మూరే నల్లప్పరెడ్డి అన్నదమ్ములు. బోడి రెడ్డి వివాహం చేసుకోకుండానే మరణించగా, కుటుంబానికి చెందిన ఉమ్మడి ఆస్తి మొత్తం నల్లప్పరెడ్డి పేరుతో ఉండేదని తెలిపారు. అనంతరం నల్లప్పరెడ్డి మరణించడంతో ఆయనకు ఉన్న నలుగురు కుమారుల మధ్య ఆస్తిని సమభాగాలుగా పంచుకోవాల్సి ఉందని చెప్పారు. అయితే తమకు రావాల్సిన సుమారు 8 ఎకరాల భూమిని తమ పెద్ద నాన్న కుమారులు తమకు తెలియకుండా రెవెన్యూ రికార్డుల్లో ఆన్‌లైన్‌లో తమ పేర్లకు మార్చుకున్నారని బాధితులు ఆరోపించారు. ప్రస్తుతం తమ తండ్రి రమణారెడ్డి పేరుపై కేవలం 1.70 సెంట్ల భూమి మాత్రమే రికార్డుల్లో చూపుతున్నారని తెలిపారు. ఈ విషయంపై గత పదేళ్లుగా అధికారుల వద్ద ఫిర్యాదులు చేస్తూ న్యాయం కోసం తిరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు సరైన పరిష్కారం లభించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ దృష్టికి పలు మార్లు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. అయితే మండల తహసీల్దార్ మాత్రం పట్టనట్టు వివరిస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట చంటి బిడ్డను కూర్చొని పెట్టుకొని కూర్చున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరగకపోతే తమకు ఆత్మహత్యే శరణ్యం అన్నారు.

# ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

**-ఎంపీడీఓ బాలాజీ**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పనికోరిన ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని ఎంపీడీఓ బాలాజీ అన్నారు. మంగళ వారం కొలత్తూరు లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వేతనదారులతో మాట్లాడుతూ ప్రస్తుతం రోజువారీ వేతనం 307 రూపాయలు ఇస్తున్నామని, పనులకు హాజరుగు వేతనదారులకు ఫేస్ ఐడెంటిఫికేషన్ ద్వారా హాజరు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా బోగస్ అటెండన్స్ అరికట్టవచ్చనని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్షేత్ర సహాయకులు ఈశ్వరయ్య పాల్గొన్నారు.



# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**- మహిళా సాధికారతకు రాస్ సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే ఆరణి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమాజాభివృద్ధికి మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఆ దశగా మహిళా సాధికారతకు, వారి అభ్యున్నతకు రాస్ అందించే సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఆరణి ఆరని శ్రీనివాసులు కొనియాడారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కచ్చప్పి ఆడిటోరియంలో మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మతో కలసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అందులో మహిళ పాత్ర చాలా కీలకమన్నారు. రాస్ ద్వారా 72,000 మంది మహిళలు సంఘాల ద్వారా ఉన్నారని, వారిని మరింత అభివృద్ధి పరిచేందుకు రాస్ ముందుంటుందని కొనియాడారు. డాలర్స్ దివాకర్ రెడ్డి మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారని, నేడు దేశ బడ్జెట్ ను నిర్ణయించే స్థాయికి







స్త్రీ ఎదిగిందని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఏ అవసరం వచ్చినా ఎప్పుడు మీకు అండగా నిలుస్తానని, నాకు తోచిన సహాయం ఖచ్చితంగా చేస్తానని భరోసా ఇచ్చారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ స్త్రీ విలువ ఎంత చెప్పినా తక్కువే మహిళలు ఎక్కడుంటారో అక్కడ లక్ష్మీదేవి కొలువు ఉంటుందని తెలియజేశారు. సుగుణమ్మ మాట్లాడుతూ గత 45 ఏళ్లుగా అనేక కార్యక్రమాలతో మహిళ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని, ప్రత్యేకించి 120 మంది మహిళలకు ఆటో నేర్పించి వారికి అండగా నిలిచామన్నారు. ఇందులో భాగంగా వయోవృద్ధులకు చేతి కర్రలు, దుప్పట్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ వంటివి ఉచితంగా అందజేశారు. 22 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. చివరగా వెయ్యి మంది మహిళలకు సంప్రదాయ దుస్తులతో కోలాటాల నడుమ ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కుమార్, రాస్ జాయింట్ సెక్రెటరీ మమతా, డైరెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీలో పంట ఉత్పాదకత, రైతు సంక్షేమంపై వివరాలు తెలపండి

**- ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో పంటల ఉత్పాదకత పెంపు అంశంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. వరి వంటి ప్రధాన పంటల దిగుబడులు జాతీయ సగటుతో పోలిస్తే తక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక పంట ఉత్పాదకత వ్యూహం రూపొందించిందా అని కేంద్రాన్ని అడిగారు. అలాగే జిల్లాల వారీగా దిగుబడి లోటుపాట్లపై అంచనాలు చేసి వాటిని రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకున్నారా, సూక్ష్మ సాగు విధానాలు, మెరుగైన విత్తనాల వినియోగం, వ్యవసాయ సలహా సేవలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అనుసంధానం వంటి చర్యలు తీసుకుంటున్నారా అని వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ మిషన్ ద్వారా వరి, గోధుమలు, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనె గింజలు వంటి పంటల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ప్రతి సీజన్‌కు ముందు విత్తన అవసరాలు అంచనా వేస్తూ కొత్త అధిక దిగుబడి రకాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ఉపయోగించేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 2015,16 నుండి 2026 ఫిబ్రవరి వరకు ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 11.49 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అమలు చేసినట్లు వెల్లడించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్రంలో 716 ఎఫ్‌పీవోలు నమోదు కాగా, 318 ఎఫ్‌పీవోలకు సుమారు రూ.20.84 కోట్ల ఈక్విటీ గ్రాంట్ విడుదల చేసినట్లు కేంద్రం తెలిపింది. రైతులు అధిక విలువ కలిగిన పంటల వైపు మళ్లేందుకు ఉద్యాన పంటల అభివృద్ధి, పంట వైవిధ్యీకరణ, వాల్యూ చైన్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పప్పుధాన్యాల ఉత్పత్తి పెంపు కోసం "మిషన్ ఆత్మనిర్భర్ ఇన్ పల్సెస్", నూనె గింజల ఉత్పత్తి పెంపు కోసం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు.



# చెదిరిన చెరువు కళ..!
# చెరువు పట్ల అధికారుల ఆదరణ కరువు!



## చెరువు చిక్కిపోతే రైతుకు కన్నీటి వరదే.!!

**చిట్టమూరు మేజర్ న్యూస్:** రైతు పక్షపాతిగా,రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు,వ్యవసాయానికి తోడ్పాటునందిస్తూ,రైతును లక్షాధికారిగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని నిత్యం వినబడే మాటలివి.రైతే దేశానికి వెన్నుముక,రైతు అభివృద్ధే మా నినాదమని మైకులు ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు ఉండనే ఉన్నాయి.అదేందో అక్షరాల చెప్పిన దానికి వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో పనులు జరుగుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అనాదిగా తమ గ్రామ ఆయకట్టుకు ఆధారమైన చెరువును పట్టాభూముల పేరుతో పూడ్చేస్తున్నా అడిగే దిక్కు లేక, ఏంచేయాలో దిక్కు తోచక అయోమయస్థితి ఎదుర్కొంటున్నామని మండలంలోని నార్తువరత్తూరు గ్రామానికి చెందిన రైతులు పలువురు మేజర్ న్యూస్ తో తమ గోడు వెల్లబోసుకుని,తమ సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపు,చెరువు కుచించుకుపోయేలా చర్యలు తీసుకుంటున్నా సంబంధిత శాఖ అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు చేశారు. చెరువులు పటిష్టంగా ఉంటే విస్తారంగా వర్షాలు కురిసినప్పుడు నీరు వృధాగా పోకుండా,వాన నీటి వృధాను అడ్డుకుని భూగర్భ జలాలు పెరిగి వేసవికాలంలో నీటి కొరత నివారించడానికి సాధ్యమవుతుంది. చెరువులంటే కేవలం నీటిని నిల్వ చేసే ప్రదేశాలే కాదు. సాగు, తాగునీటికి ఆధారాలు.జలచరాలకు ఆశ్రయాలు. మనుషుల్ని, పంటల్ని, పశువులను కాపాడే కవచాలు.చెరువుల ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య వికాసం, వ్యవసాయ శ్రేయస్సు,సామాజిక ఐక్యత,ఉమ్మడి జీవన విధానానికి అనుసంధాన కేంద్రాలుగా వర్ధిల్లాలి.గ్రామాల ఆర్థిక, సాంస్కృతిక, జీవనశైలిలో భాగంగా విరసిల్లేవి.ప్రస్తుత కాలంలో చెరువుల ఆక్రమణలు, నిర్లక్ష్య నిర్వహణలతో ఆనవాళ్లు కోల్పోతున్నాయి.పట్టించుకోవాల్సిన వారు మామూళ్లకు తలొగ్గి బడాబాబులు,భూస్వాములతో కుమ్మక్కై చెరువుల పరిస్థితుల్ని నిర్వీర్యం చేసేస్తున్నారని రైతులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ సాగు వ్యవస్థలో చెరువులే 70శాతం పైగా భూభాగానికి నీటి వనరులుగా తోడ్పడుతాయి.చెరువులున్న పరిసర ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండదు.భూగర్భంలో తక్కువ లోతుల్లోనే నీరు లభ్యమవుతుంది.చెరువు గట్లవెంట చెట్లు దండిగా పెరుగుతాయి.ప్రస్తుతం చెరువులు స్థిరాస్తి వ్యాపారం లో చిక్కిపోయి,మాయమైపోయే దుస్థితికి నార్తుఒత్తూరు చెరువే నిదర్శనమన్నారు.ప్రస్తుతం చెరువు నిర్వహణను సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు తప్పవని బావురు మంటున్నారు. ఆయకట్టు రైతాంగానికి ఆధారమైన చెరువు రూపురేఖలు కోల్పోతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల ఆదరణ కరువైందన్నారు. పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.చెరువుల బాగోగులు పట్టించుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులకు విషయం తెలిసిన అది తమ పని కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు.పట్టా భూముల పేరుతో అనాదిగా ఉన్న చెరువును పూడ్చేస్తూ నిబంధనలను తుంగలో తొక్కి మట్టి తరలిస్తూ,ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.అందాల్సిన వరకు ముడుపులు అందడంతో కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయకట్టు రైతాంగానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన సాగునీటి సంఘాల వారు సైతం మౌనం దాల్చడం వెనక రాజకీయ అండదండలు మెండుగా ఉండడమేనన్న ఆరోపణలూ ఉన్నాయి.



## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** తూర్పుకనుపూరు గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ జాతర సందర్భంగా జిల్లా ఎస్పి అజిత వేజండ్ల అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం అర్ధరాత్రి తూర్పుకనుపూరు గ్రామం చేరుకున్న ఎస్పికి ఇన్‌చార్జ్ డిఎస్పి, వలయాధికారులు, స్థానిక పోలీసులు ప్రోటోకాల్ నిబందనల ప్రకారం ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్వించుకున్న ఎస్పికి దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి బాధ్యులు ప్రత్యేక పూజలు చేయించి తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం ఎస్పి పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి జాతర సందర్బంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేయాలని ఆదేవించినట్లు తెల్సింది.

# ముత్యాలమ్మ జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- వాకాడు డిపో నుండి తొలి సర్వీసు ప్రారంభించిన డిపో మేనేజర్ఎం.సి. పెంచలయ్య
-తూర్పు కనుపూరుకు 115 ప్రత్యేక బస్సులు
-వాకాడు డిపో నుంచి తొలి సర్వీసు ప్రారంభం

**వాకాడు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం తూర్పు కనుపూరులో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రాంతాల నుంచి జాతర ప్రాంగణానికి ప్రత్యేక బస్సులను




నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం వాకాడు డిపో నుంచి జాతర ప్రత్యేక బస్సుల మొదటి సర్వీసును డిపో మేనేజర్ ఎం.సి. పెంచలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మొత్తం 115 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఈ సర్వీసులు ప్రధాన కేంద్రాల నుంచి కింది విధంగా నడుస్తాయని పేర్కొన్నారు.గూడూరు నుంచి: 40 బస్సులు కోట నుంచిబల్లవోలు మీదుగా, 25 బస్సులునెల్లూరు నుంచి 15 బస్సులు,ముత్తుకూరు నుంచి 15 బస్సులు, నాయుడుపేట నుంచి కోట, బల్లవోలు మీదుగా 10 బస్సులు,సూళ్లూరుపేట నుంచి వాకాడు, కోట మీదుగా10 బస్సులు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.ప్రస్తుత జాతర రద్దీని దృష్టిలో ఉంచుకుని కూడా టికెట్ ధరలను సామాన్యులకు భారంగా లేకుండా, తక్కువ ధరలకే నిర్ణయించినట్లు మేనేజర్ తెలిపారు. భక్తులందరూ సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఏ.డి.సి.ఎం. రఘురామయ్య, ఎన్.ఎం.యు.ఏ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.



# వడమాలపేట వద్ద 20కిలోల గంజాయి పట్టివేత

## - నలుగురు నిందితులు అరెస్ట్
## - పోలీస్ బృందాన్ని అభినందించిన పుత్తూరు డిఎస్పీ

**వడమాలపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గం వడమాల పేట మండలంలో పోలీసులు 20 కేజీల గంజాయిని పట్టుకుని నలుగురిని అరెస్టు చేశారు పుత్తూరు డిఎస్పి రవికుమార్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు ఇతర సిబ్బంది కలిసి సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా వడమాలపేట మండలం టిటిడి స్థలాల సమీపంలో ఒక మోటార్ సైకిల్ ఒక స్కూటీతో పాటు కొన్ని బ్యాగులను తనిఖీ చేయగా అనుమానాస్పదంగా ఉన్న వస్తువులు లభ్యమైనట్లు వెల్లడించారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భవాని(42) భర్త జి రాంబాబు బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ కృష్ణాజిల్లా మల్లి చెట్టి కృష్ణారావు (42) తండ్రి చెన్నకేశవులు నందిగామ పాలెం గ్రామం బాపులపాడు మండలం కృష్ణా జిల్లా గోగుల సాంసన్( అలియాస్ )రాజు 33వయసు. తండ్రి రవి ఓజిగుప్పం గ్రామం నగిరి మండలం చిత్తూరు జిల్లా. జి ఊర్మిళ (26) భర్త పేరు సామ్సన్ ఓ జి కుప్పం గ్రామం నగరి మండలం చిత్తూరు జిల్లా వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద ఉన్న ట్రాలీ బ్యాగ్ ను తనిఖీ చేయగా అందులో 10 బండిల్స్ లో ప్రతి బండిల్ 2 కేజీలు చొప్పున మొత్తం 20 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు ూ1ూ2 ముద్దాయిలు అనకాపల్లి ప్రాంతానికి చెందిన ఏ5 ముద్దాయి వద్ద నుండి కిలో రు5000 కు కొనుగోలు చేసి ఖ3ఖ4 లకు కిలో రూ 10,000 కు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు ఈ కార్యక్రమంలో సిఐ రవీంద్ర ఎస్ఐ హరీష్ పోలీసులు పాల్గొన్నారు.

# షార్‌లో ఘనంగా సిఐఎస్ఎఫ్ 57వ స్థాపన దినోత్సవం

## - రైజింగ్ డే పరేడ్ నిర్వహణ
## - విశిష్ట సేవలందించిన సిబ్బందికి పురస్కారాలు



**తడ/ శ్రీహరికోట, మేజర్ న్యూస్:** కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) తన 57వ స్థాపన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించింది. 1969లో స్థాపించబడిన ఈ దళం దేశంలోని ప్రధాన పారిశ్రామిక సంస్థలు, కీలక ప్రాజెక్టులు, విమానాశ్రయాలకు భద్రత కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (ఎస్‌డీఎస్‌సీ షార్) సిఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో కొత్తచిను బారక్ యూనిట్ పరేడ్ గ్రౌండ్‌లో రైజింగ్ డే పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డీఎస్‌సీ షార్ డైరెక్టర్ పద్మకుమార్ ఈ.ఎస్. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్, అసోసియేట్ డైరెక్టర్ ముత్తుచెజియన్ ఎస్, కంట్రోలర్ రమేష్ బాబు జి, డిప్యూటీ డైరెక్టర్ ఎంఎస్‌ఏ పి. గోపీకృష్ణతో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. పరేడ్ కమాండర్‌గా ఇన్స్పెక్టర్ బిరేంద్ర సింగ్ ప్రధాన అతిథికి సాధారణ వందనం అందజేశారు. అనంతరం వేదిక అనుమ తితో ఆరు ప్లాటూన్లతో మార్చ్ పాస్ట్ నిర్వహించి ఆకట్టుకున్నారు. పరేడ్ అనంతరం సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ వివిధ యూనిట్లు సాధించిన విజయాలను వివరించారు. హెచ్‌ఈపీ యూరి-1, యూరి--2 వద్ద జరిగిన "ఆపరేషన్ సిందూర్" సమయంలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఎన్హెచ్‌పీసీ ఉద్యోగులు, ఇతర సిబ్బందిని సురక్షితంగా బంకర్లకు తరలించి వారి ప్రాణాలను కాపాడిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే విమానాశ్రయ భద్రతా విభాగంలో సిఐఎస్ఎఫ్ సాధించిన విజయాలను వివరించారు. 2025 జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కూలిపోయిన ఎయిర్ ఇండియా ఏఐ--171 విమాన ప్రమాద సమయంలో సిఐఎస్ఎఫ్ అహ్మదాబాద్ యూనిట్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి అగ్ని ప్రమాదాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ సేవలను గుర్తించి కేంద్ర హోం మంత్రి, పౌర విమాన యాన మంత్రిత్వ శాఖ సిబ్బందిని అభినందించినట్లు చెప్పారు. ముంబై విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రత కలిగిన విమానాశ్రయంగా గుర్తింపు పొందిందని, సిఐఎస్ఎఫ్ అందిస్తున్న సేవలకు వరల్డ్ క్వాలిటీ కాంగ్రెస్ సంస్థ ముంబై యూనిట్‌ను సత్కరించినట్లు వివరించారు. అలాగే దేశవ్యాప్తంగా 250కు పైగా సముద్ర తీర పోర్టులకు సిఐఎస్ఎఫ్‌ను భద్రతా నియంత్రణ సంస్థగా కేంద్ర ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. శ్రీహరికోటలోని షార్ దీవి సిఐఎస్ఎఫ్ భద్రతలోనే ఉందని, తీర ప్రాంతం మరియు సమీప గ్రామాలకు భద్రత కల్పించడం తమ ప్రధాన బాధ్యతగా కొనసాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా "వందే మాతరం కోస్టల్ సైక్లోథాన్--2026"ను చిరాల నుంచి నాయుడుపేట వరకు విజయవంతంగా నిర్వహించడంలో విశేష సేవలందించిన సిబ్బందికి డైరెక్టర్ బహుమతులు అందజేశారు. అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఇన్స్పెక్టర్ శశికుమార్ (విజిలెన్స్), ఎస్ఐ వికాస్, ఎస్ఐ బి. మంజునాథ్ తదితరులను అభినందించారు. అలాగే ఎస్‌డీఎస్‌సీ షార్ శ్రీహరికోట సిఐఎస్ఎఫ్ యూనిట్ 2025 సంవత్సరానికి గాను ఉత్తమ యూనిట్ ట్రోఫీని కూడా అందుకున్నట్లు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ఎస్‌డీఎస్‌సీ షార్ అధికారులకు సీనియర్ కమాండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.









# అందరి సహకారంతోనే చిత్తూరు అభివృద్ధి

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- మేయర్ ఎస్ అముద అధ్యక్షతన నగర పాలక కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు
- అజెండా, టేబుల్ అజెండా అంశాలపై చర్చించి ఆమోదం
- 2026-27 బడ్జెట్ అంచనాలకు ఆమోదం
- భావోద్వేగాల నడుమ ప్రస్తుత కౌన్సిల్ చివరి సమావేశం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అందరి సహకారంతోనే చిత్తూరు అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి కోసం కలిసి వచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకెళ్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం చిత్తూరు నగరపాలక కౌన్సిల్ సాధారణ సమావేశం నగర మేయరు ఎస్ అముద అధ్యక్షతన జరిగింది. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. చిత్తూరు అభివృద్ధి కోసం తనతో కలిసి వచ్చిన మేయర్, డిప్యూటీ మేయర్లు, సభ్యులకు అభినందించారు. ఏ పార్టీలో ఉన్నా.. ప్రజల కష్టాలకు స్పందించి పనిచేయాలన్నారు. చిత్తూరు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పనులు చేయడానికి ముందుకు వచ్చారని అభినందించారు. గడిచిన నాలుగు దశాబ్దాల్లో చిత్తూరు అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదని.. ఈ పరిస్థితిని మార్పు చేసి చిత్తూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకెళుతున్నట్లు వివరించారు. చిత్తూరు ఫారెస్ట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలుడు నిరుప్ పేరు మీదుగా నిరూప్ ఫారెస్ట్ రోడ్డుగా పేరు పెట్టామని, ఇందుకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కక్షలతో కూడిన రాజకీయం వల్ల అభివృద్ధి జరగదని.. వాటికి స్థానం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి చిత్తూరును అభివృద్ధి బాటలో నడిపిద్దామన్నారు. ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం మరో వారం రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో.. పార్టీలకతీతంగా ఆత్మీయ సమావేశం నిర్వహించడం ద్వారా సరికొత్త సంప్రదాయానికి నాంది పలుకుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరుకావాలని కోరారు.నగర మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. గత ఐదేళ్ల కాలంలో నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామని, ఇందుకు సహకరించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు, డిప్యూటీ మేయర్లు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారి నాయకత్వంలో చిత్తూరు మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత కౌన్సిల్ ఆఖరి సమావేశం కావడంతో.. డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు బావోద్వేగాలతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు సహకరించిన నగరపాలక అధికార యంత్రాంగానికి, ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిల్ సాధారణ సమావేశంలో భాగంగా.. అజెండా, టేబుల్ అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ప్రధానంగా నగరపాలక పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, రోడ్డు విస్తరణ పనులు, సిమెంట్ రోడ్లు కాలువలు వంటి పనులకు ఆమోదం తెలిపారు. గంగినేని చెరువు పార్కు, ఇతర పార్కుల్లో పలువురు జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు, నగరంలో పలు వీధులు, రోడ్లకు పేర్లు పెడుతూ తీసుకున్న నిర్ణయాలను ఆమోదించారు. నగరపాలక పరిధిలో పలు ప్రాంతాలకు ఇదివరకే ఉన్న దళిత వాడ, హరిజనవాడ, గిరిజన వాడ పేర్లను తొలగిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. కట్టమంచి వద్ద ఎస్టీపీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. నగరపాలక పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, మేయరు, డిప్యూటీ మేయర్లు, సభ్యుల సహకారం మరువలేనిది అన్నారు. నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.సమావేశంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నగరపాలక అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**2026-27 బడ్జెట్ అంచనాలకు ఆమోదం**: చిత్తూరు నగరపాలక కౌన్సిల్ బడ్జెట్ సమావేశం నగర మేయరు ఎస్ అముద అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంలో చిత్తూరు నగరపాలక సంస్థకు చెందిన సాధారణ నిధులు, ప్రభుత్వ గ్రాంట్లకు సంబంధించి 2025-26 సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలను, 2026-27 సంవత్సరం బడ్జెట్ అంచనాలను ఆమోదించారు.







**సభ్యులకు సత్కారం:** చిత్తూరు నగరపాలక ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సభ్యులను ఘనంగా సత్కరించారు. మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిల్, నగరపాలక సంస్థ తరఫున ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు పాల్గొన్నారు.





## మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీ క్యాప్టెన్ పి. సత్య ప్రసాద్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చించి తగు చర్యలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ క్యాప్టెన్ పి. సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం చిత్తూరు జిల్లా మాజీ సైనికుల సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ ఎం. బాలాజీ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి.రాఘవులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా, చిత్తూరు జిల్లా మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన వార్ మెమోరియల్ కోసం డైరెక్టర్ 2,72,550 రూపాయలను సహాయంగా అందజేశారు. ఇది మాజీ సైనికుల సేవలకు గౌరవ సూచకంగా ఇచ్చిన ప్రత్యేక సహాయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం లోని ఫైళ్లు, రిజిస్టర్లు కార్యాలయ పని తీరును కూడా డైరెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:**




తిరుపతి అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నటువంటి బి లక్ష్మీదేవి ని ఉత్తమ సేవా అవార్డుతో సత్కరించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎం ఏసి ఫుడ్ సర్వీసింగ్ అండ్ టెక్నాలజీ విభాగంలో అవార్డు అందుకున్న ఆమెకు హృదయపూర్వక అభినందనలు జి. చంగల్ రాయులు వీఆర్వో అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ తెలియజేశారు.

## గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు హెచ్‌పీవీ టీకా



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురుజాల జీవన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గోళ్ళ హరిప్రసాద్ చౌదరి పాల్గొన్నారు. అలాగే సహకార సంఘ అధ్యక్షులు దేవపత్ని ప్రతాప్ నాయుడు, స్థానిక సర్పంచ్ రజినీకాంత్, గుడిపాల వైద్యాధికారి డాక్టర్ సంధ్య, చంద్ర మహేష్ ఆధ్వర్యంలో టీకా కార్యక్రమం జరిగింది. గుడిపాల మండలం వసంతపురం పంచాయతీకి చెందిన 14 సంవత్సరాల బాలికలకు ఈ టీకా వేయగా, ఈరోజు మొత్తం 17 మందికి టీకా అందించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిశ్రీతీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసంతపురం సర్పంచ్ రజిని, సూర్యనారాయణ, విజయ, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ డీడీఈ పరిధిలో గత ఏడాది ఏప్రిల్లో జరిగిన తృతీయ సంవత్సరం డిగ్రీ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను మంగళవారం విడుదల చేసినట్లు డీన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పీజీ రెగ్యులర్ కోర్సులకు సంబంధించిన సెకండ్ సెమిస్టర్ ఫలితాలను సైతం విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు. ఫలితాల కోసం విద్యార్థులు వర్సిటీ అధికారిక వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీఆర్ఏ లక్ష్మణ

– రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వీఆర్ఏ. షేక్. ఇర్ఫాన్ అలీ...




**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా చిత్తూరు జిల్లా, రొంపిచెర్ల మండలానికి చెందిన వీఆర్ఏ వై.లక్ష్మణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రొంపిచెర్ల మండలానికి చెందిన వీఆర్ఏ షేక్. ఇర్ఫాన్ అలీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఇటీవల విజయవాడ లోని రాష్ట్ర రెవిన్యూ భవన్ లో ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు, ఏపీ వీఆర్ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఏపీ వీఆర్ఏ అసోసియేషన్ రాష్ట్ర కార్య వర్గ సమావేశం జరిగిందన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా వీఆర్ఏ వై.లక్ష్మణకు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఆర్ఏ షేక్. ఇర్ఫాన్ అలీకి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలు గురించి వాటి పరిష్కారం కొరకు భవిష్యత్ లో చేయాల్సిన కార్యక్రమాల గురించి సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశం లో ఏపీ వీఆర్ఏ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు బొప్పరాజు వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, రాంబాబు, శ్రీనివాస రెడ్డి, చంద్రమోహన్, మధుబాబు, గంగాధర్, సూరిబాబు,మనోహర్ రాజన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి. కోదండన్, డివిజన్ నాయకులు వాసు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన మహిళలతోనే సమాజం అభివృద్ధి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా దేశం మరింత బలంగా ఉంటుందని పలువురు వైద్యులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పద్మావతి మహిళా వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఎన్ఎస్ఎస్ యూనిట్-3, హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్కేడి కనకాస్ ఆయుర్వేద స్పెషాలిటీ అండ్ పెర్టిలిటీ హాస్పిటల్ సహకారంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.కార్తి, డా.నిఖత్, డా.తేజస్వి, డా.స్వాతి నీలిమా డా.మౌనిక వంటి అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని వైద్య సేవలను అందించారు. విద్యార్థులు, అధ్యాపకులకు సులభంగా వైద్య సేవలు అందించి మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.కార్తీక్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, అయితే చాలామంది మహిళలకు హార్మోన్ అసమతుల్యత, పిసిఓడి, మానసిక ఒత్తిడి, జీర్ణ, చర్మ సమస్యలు వంటి ప్రారంభ లక్షణాలను పట్టించుకోకుండా వదిలేయడంతో జీవనశైలి మార్పులు, సమతుల ఆహారం సహజ ఔషధాల ద్వారా ఆయుర్వేదంలో ఈ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. ఆయుర్వేదం చికిత్స కంటే నివారణకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందని, సమతుల ఆహారం, సరిపడ నిద్ర, ఒత్తిడి నియంత్రణ నియమిత వ్యాయామం ద్వారా సమగ్ర ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఇందులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నీరజ, ఎన్ఎస్ఎస్ బ్యూరో లలిత కుమారి, హెల్త్ సెంటర్ మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ పద్మావతి, మహిళా అధ్యయన విభాగ అధ్యాపకులు, డాక్టర్ మాధవి, డాక్టర్ పద్మావతి, వందమంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పివి వ్యాక్సిన్

**పూతలపట్టు, మేజర్ న్యూస్:** పూతలపట్టు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు ఈ వ్యాక్సిన్ కావాలా గర్భాశయ క్యాన్సర్ ను నివారించవచ్చని ఆమె తెలిపారు వ్యాక్సిన్ వేసుకున్న వారికి తిరిగి పార్టీ జ్వరం రావచ్చని తగిన మందులు వేసుకోవాలని తల్లిదండ్రులకు వివరించారు ఇటువంటి బయందోళనకు గురికారని డాక్టర్ ప్రియాంక తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎంతోమంది మహిళలకు విద్యను అందించిన విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే అని ఎస్వీయూ రెక్టార్ ఆచార్య అప్పారావు కొనియాడారు. సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతమ్మ నగర్ రోడ్డు లోని ఆమె విగ్రహానికి ఆచార్య అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. మహిళల విద్య కొరకు పూణేలో 1848లో బాలికలకు పాఠశాలను మొదటిసారిగా భర్త జ్యోతిరావు పూలే సహకారంతో స్థాపించారని తెలిపారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ నేటి మహిళా లోకానికి ఆదర్శవంతమైన స్త్రీ సావిత్రిబాయి పూలే అని చెప్పారు. భర్త సహాయ సహకారాలతో విద్య నేర్చుకుని అనేక అవమానాలను భరించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న పుణ్యమూర్తి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.



## సావిత్రిబాయి పూలేకి విద్యార్థులు నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా మహిళా వర్సిటీ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెచ్ ఓ డి, ఆచార్యులు అముదువల్లి సునీత శిరీష బేబీ ప్రసూన అనిత విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆచార్యులు అనిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎంతో ఆదర్శనీయమని, ఆనాడు బాలికల కోసం పోరాడిన పోరాటమే ఈనాడు ప్రతి మహిళా చదువుకోడానికి, ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించబడిందన్నారు. తను మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఎంతోమంది మహిళలు ఉపాధ్యాయ వృత్తి లోకి రావడానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అలాంటి ఉత్తమమైన మహిళను స్మరించుకోవడం గొప్ప విషయమై పేర్కొన్నారు.



## 13న విశ్వకర్మ ప్రదర్శన మేళా

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి



శిల్పారామం, మదనపల్లి సిటిఎం రోడ్ శివాజీ నగర్ లోని పద్మావతి కల్యాణ మండపంలో ఎంఎస్ ఎంఈ డెవలప్మెంట్, ఫెసిలిటేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో (మార్చి 13వతేది నుండి 15 వతేదీ వరకు) మూడు రోజులపాటు ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రదర్శన మేళాను నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ మురళీమోహన్ (చినబాబు) తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ సంప్రదాయ అసంఘటిత రంగ చేతి వృత్తి కళాకారులకు ఆర్థిక స్వాలంబన కల్పించడానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో తిరుపతితో పాటు అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం డిఆర్డిఏ మెప్మా సహకారంతో కుటుంబ ఆధారిత చేతివృత్తుల వారికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడాకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 18 రకాల చేతి వృత్తుల వారు ఈ మేళాను సందర్శించడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రూ.36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**రామకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గం, రామ కుప్పం మండల పరిధిలోని కవ్వంపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించ నున్న సీసీ రోడ్డుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

**- గర్భాశయ క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు**

**- పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**



**కుప్పం, మేజర్‌న్యూస్ :** రానున్న రోజుల్లో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధుల నివారణ కోసం 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించాలని పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలోని కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ టీకాల కార్యక్రమం చేపట్టడం జరిగిందని నాయకులు తెలిపారు. 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మణిరత్నం, పి.కె.ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట యూనిట్ ఇంచార్జి ముఖేష్, నాయకులు ఉదయ్ కుమార్ వడియార్ తదితరులతోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఒక పక్క రాజకీయం.. మరో పక్క వ్యవసాయం



**- కామిరెడ్డిని అభినందించిన పలువురు రైతులు**

**పెల్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గత 47 ఏళ్ల సంవత్సరాలనుండి అటు రాజకీయంలో ఇటు వ్యవసాయంలో పట్టు వదలని విక్రమార్కుడుగా ఉంటూ రాష్ట్ర స్థాయి వరకు రాణించి రాజకీయ వ్యవసాయ రంగంలో తనదైన ముద్ర వేసుకుంటూ వస్తున్నారు. రాజకీయంగా తన దైన శైలిలో ఎన్నో పదవులు చేపట్టి గ్రామ స్థాయి నుండి నేడు రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన గొప్ప నాయకుడు అతను.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఎల్లప్పుడూ ఆరాధిస్తూ ఉంటున్నారు.అటు రాజకీయాల్లో నే కాకుండా ఇటు వ్యవసాయంలో కూడ ఆయన దూసుకుపోతున్నారు. 2025-2026 రబీ సీసన్ లో నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా ఎన్నడూ లేని విదంగా తెలంగాణ రాష్ట్రము నుండి కొత్త రకం ఆర్.ఎన్.ఆర్ క్రాస్ 77 వరి విత్తనం తెచ్చి దాదాపు 45 ఎకరాల వరకు పంట సాగు చేశారు. అత్యధిక దిగుబడి సాధించిన కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కు పలు ప్రాంతంలోని ప్రజలు అభినందనలు తెలిపారు.

## శ్రీవిద్య హైస్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో : ఎంఈఓ రవి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** యువతను పరిశోధన వైపు ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నట్లు స్థానిక ఎంఈఓ రవి గుర్తు చేశారు. మంగళవారం సత్యవేడు శ్రీవిద్య హైస్కూల్ ప్రాంగణంలో కరస్పాండెంట్ నాగయ్య అధ్యక్షతన ప్రిన్సిపాల్ రాధా పర్యవేక్షణలో సైన్స్ ఎక్స్‌పో మేళాకు ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ రవి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవడంతోపాటు నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను అవగాహన చేసుకోవడానికి సైన్సు మేళాలు చక్కటి వేదిక అన్నారు.భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928లో అత్యుత్తమ పరిశోధన రామన్ ఎఫెక్ట్ ను ప్రకటించి 1930లో నోబెల్ బహుమతి ఆయన అందుకున్నట్లు గుర్తు చేశారు.ముఖ్యంగా మేళాలో హైడ్రాలిక్ క్రేన్,మానవ జీర్ణ వ్యవస్థ,వైఫైతో కార్లు కంట్రోల్ చేయడం, హైడ్రాలిక్ ప్రొక్లైన్,భౌతిక రసాయనిక మార్పులు, చంద్రయాన్ 3,సోలార్ త్రిడి వ్యవస్థ, బయోగ్యాస్ వంటి సైన్సు సంబంధించి విద్యార్థులు ప్రదర్శించిన వందలాది నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీవిద్య హైస్కూలు ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంట్లో కారం కొట్టి చైన్ దొంగతనానికి యత్నం



**పూతలపట్టు, మేజర్ న్యూస్:** మొదలుపట్టు మండలం దిగువ పోటుగానం హరిజనవాడకు చెందిన బంగారం అనే మహిళ తలపులపల్లి హోటల్ లో నివసిస్తూ జీవనం సాగిస్తుంది మంగళవారం టిఫిన్ తినేందుకు వచ్చిన ఓ వ్యక్తి ఆమె కంట్లో కారం చల్లి మెడలో ఉన్న బంగారు గొలుసును దొంగలు ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం అప్రమత్తమైన ఆమె ప్రతిఘటించి అతడిని పట్టుకుంది స్థానికులు సహాయంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు సమాచారం అందించి పోలీసులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు సీఐ గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాడి రైతులకు అవగాహన సదస్సు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** సంగం డైరీ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతుల వైపు ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా "లూజ్ హౌసింగ్ విధానం" పై అవగాహన కల్పించారు. ఈ విధానం ద్వారా రైతులకు తక్కువ నిర్వహణ ఖర్చులు ఉండి, ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉంటుందని సంగం డెయిరీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సంగం డెయిరీ సీఓఓ అనిల్ కుమార్ ప్రారంభించారు. ఇటీవల కనుమల దొడ్డి బి ఎం సి పరిధిలోని కోటగడ్డ గ్రామంలో ఒక మోడల్ డెయిరీ ఫారాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ మోడల్ ఫారాన్ని డా. వై.పి. వెంకటేశ్వర్లు, ప్రాంతీయ మేనేజర్ రాయలసీమ ప్రాంతం వాసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. శ్రవణ్ కృష్ణ, మేనేజర్, రవి అమ్మినేని, జోనల్ మేనేజర్, కృష్ణ రెడ్డి, సూపర్వైజర్ పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ కాలనీలో ఇళ్ల పట్టాలను అమ్ముకున్నారు

**- ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు**

**- విచారణ చేసి దోషులను శిక్షించాలి**

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని లక్ష్మీనారాయణ కాలనీలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను కొందరు అమ్ముకున్నారని మండల టీడీపీ నాయకుడు దొరబాబు నాయుడు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలకు గత టీడీపీ, వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో సర్వే నెంబరు 1605/1, 1606/2 లో సుమారు 172 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. అయితే ఇళ్ల పట్టాల పంపిణీలో స్థానిక ప్రజాప్రతినిధులు సుమారు 100 ఇళ్ల పట్టాలను కాజేసి, ఇతరులకు అమ్ముకున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు 20 నెలల కాలంలో ఐదు సార్లు ఫిర్యాదు చేశామన్నారు. ప్రజాప్రతినిధులు ఇళ్ల పట్టాల స్థానంలో కార్డులలో అడ్రస్ లు వ్రాసి పేదలకు ఇచ్చి భారీగా నిధులు వసూలు చేశారని తెలిపారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పిన ప్రజాప్రతినిధి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా టీడీపీ లోకి వచ్చి తన ఆస్తులను కాపాడుకుంటున్నారని ఆరోపించారు. నా భార్య పేరుతో ఇచ్చినటువంటి ఇంటి పట్టాను కూడా విక్రయించారని చెప్పారు. ఇళ్లపట్టాల దుర్వినియోగం పై ఇన్ చార్జి తహసీల్దార్ కిరణ్ కుమార్ కు కూడా ఫిర్యాదు చేసిన ఎలాంటి లాభం లేదన్నారు. విచారణ జరిపి రెండు ఇళ్ల పట్టాలను ఇవ్వలేదని గుర్తించి వాటికి నోటీసు బోర్డులను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సమగ్రంగా విచారణ జరిపితే వాస్తవాలు బయటికి వస్తాయని అన్నారు. లక్ష్మీనారాయణ కాలనీలో జరిగిన ఇళ్ల పట్టాల దుర్వినియోగంపై ఫిర్యాదు చేస్తే నీ అంతు చూస్తాం అని కొందరు బెదిరిస్తున్నారని విలపించారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. న్యాయం జరగకపోతే సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.







## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ మొత్తాన్ని చూపించి విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. పోలీసులు యొక్క విధి విధానాలను చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసులంటే అహర్నిశలు ప్రజల కోసం ధన,మాన, ప్రాణాలను కాపాడే వ్యక్తులని వివరించారు. పోలీసులంటే ఒకరు కూడా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. తప్పు చేసిన వాళ్ళు మాత్రమే భయపడాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ ప్రసాద్,విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్.ఎన్. జ్యోతినాథ్,ఇంచార్జ్ హిమగిరి, డైరెక్టర్ రవితేజ, ఉపాధ్యాయులు బేబీరాణి, ఉష,లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ సంఘసంస్కర్త, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే బ్రిటిష్ వారితో మానవ హక్కుల కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం, అంటరానితనం మీద, ఎన్నో పోరాటాలు చేసి, ఎన్నో త్యాగాలు చేసి, మహిళలు విద్య నేర్చుకోవాలని 1848 సంవత్సరంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన టువంటి గొప్ప ధైర్యశాలి సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే మనదేశంలో దాదాపు 52 పాఠశాలలను నిర్మించి విద్యాభివృద్ధికి కృషిచేసి గొప్ప చరిత్ర కలిగినటువంటి సావిత్రిబాయి పూలే గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ భారతదేశంలో ఉన్న మహిళలందరూ కూడా సావిత్రిబాయి పూలే యొక్క ధైర్య సాహసాలు గుండెల నిండా నింపుకొని అన్ని రంగాలలోనూ మహిళలు ముందు ఉండే విధంగా ఉండాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, డాక్టర్ నక్క ప్రసాద్,మనీ , ఆరీఫ్,ముని చంద్ర, చందు, పసల ఎలిషా, జానకిరామ్, వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉబ్బ దేవర మహోత్సవం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని, పాతపేట బైరుగానిపల్లి ధోబీ ఘాట్‌లో నెలకొనయుండు శ్రీ ప్రసన్న ఉబ్బ గంగమ్మ దేవస్థానం నందు శ్రీ ప్రసన్న ఉబ్బ దేవర కార్యక్రమాన్ని కుప్పం రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గంలోని రజకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.మంగళవారం ఉదయం చిన్న గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గంగపూజ చేసి ఉబ్బు దేవర పూజా కార్యక్రమాన్ని పొంగళ్ళు, దీపారాధన , బాణవేడుకలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నన్, పవన్ చంద్ర, రవి కుమార్, నరసింహులు,ఎస్. దయాకర్, రంగనాథ్, మురళి, గోవింద, విష్ణు కుమార్, విశ్వ, చంద్ర శేఖర్, వేణుగోపాల్, రాజు , చలపతి, ఎస్. టి. శ్రీనివాసులు, నరేష్, రత్నమ్మ, రాణి, కుప్పం నియోజకవర్గ రజక సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్థానిక నాయకులు మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామకుప్పం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1983లో పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే అధికారం చేపట్టి ప్రభంజనంలా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగు జాతి గర్వంగా నిలిచిన మహానటుడు, ప్రజానాయకుడు శ్రీ నందమూరి తారక రామారావు గారి సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ విగ్రహం ఏర్పాటు ద్వారా ఆయన ఆశయాలు, సేవలు తరతరాలకు గుర్తుండేలా చేయడం మన అందరి బాధ్యత అని కంచర్ల శ్రీకాంత్ అన్నారు.

# బీసీలకు చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్ కల్పించాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** బీసీలకు చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్ కల్పించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. మంగళవారం భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కుటుంబ సభ్యులతో అరగంట సేపు పైగా చర్చలు జరిపారు. ఇందులో భాగంగా కృష్ణయ్య మనవడు రిషి నందన్, రిత్విక్ నందన్ మనవరాలు అక్షర, కృతిక తో 20 నిమిషాలు ఆడుతూ సరదాగా గడిపారు. మనవడు గీసిన ప్రధానమంత్రి ఫోటోలు ప్రధానికి బహుకరించారు. మనవరాలు గీసిన చిత్రాలను ప్రధానమంత్రికి బహుకరించారు. అనంతరం మోడీ కృష్ణయ్య తో మాట్లాడుతూ పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల 80 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీమును విస్తరించి అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని కోరారు. బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని కోరారు. ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ, ఎస్టీ, బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ,, ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెటులో



రెండు లక్షల కోట్లు బీసీలకు కేటాయించి కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలు అమలు చేసే పథకాలకు 60 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. జాతీయ బి.సి కార్పొరేషన్ ద్వారా బి.సి కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు, కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

# ముత్యాలమ్మ జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- వాకాడు డిపో నుండి తొలి సర్వీసు ప్రారంభించిన డిపో మేనేజర్ఎం.సి. పెంచలయ్య
- తూర్పు కనుపూరుకు 115 ప్రత్యేక బస్సులు
- వాకాడు డిపో నుంచి తొలి సర్వీసు ప్రారంభం

**వాకాడు,మేజర్ న్యూస్** చిల్లకూరు మండలం తూర్పు కనుపూరులో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రాంతాల నుంచి జాతర ప్రాంగణానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం వాకాడు డిపో నుంచి జాతర ప్రత్యేక బస్సుల మొదటి సర్వీసును డిపో మేనేజర్ ఎం.సి. పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ. జాతరకు వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా మొత్తం 115 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఈ సర్వీసులు ప్రధాన



కేంద్రాల నుంచి కింది విధంగా నడుస్తాయని పేర్కొన్నారు. గూడూరు నుంచి: 40 బస్సులు కోట నుంచిబల్లవోలు మీదుగా, 25 బస్సులునెల్లూరు నుంచి 15 బస్సులు, ముత్తుకూరు నుంచి 15 బస్సులు, నాయుడుపేట నుంచి కోట, బల్లవోలు మీదుగా10 బస్సులు,సూళ్లూరుపేట నుంచి వాకాడు, కోట మీదుగా10 బస్సులు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.ప్రస్తుత జాతర రద్దీని దృష్టిలో ఉంచుకుని కూడా టికెట్ ధరలను సామాన్యులకు భారంగా లేకుండా, తక్కువ ధరలకే నిర్ణయించినట్లు మేనేజర్ తెలిపారు. భక్తులందరూ సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఏ.డి.సి.ఎం. రఘురామయ్య, ఎన్.ఎం.యు.ఏ ఎస్.డబ్ల్యు.ఎఫ్ ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలను పర్యవేక్షించిన డీఈసీ స్క్వాడ్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవట గుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలను డిఈసి స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరపు ఫిజికల్ సైన్స్ 1 పరీక్షకు 152 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 148 మంది విద్యార్థులు హాజరయ్యారని, నలుగురు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి తెలిపారు. ఎస్సై నవీన్ బాబు తమ సిబ్బందితో కలిసి భద్రతా చర్యలను చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీసిటీని సందర్శించిన 'సోలుం' చైర్మన్

**- పెట్టుబడి అనుకూల వాతావరణంపై ప్రశంస**

**సత్యవేడు, మేజర్ న్యూస్:** శ్రీసిటీలో నిర్మాణ తుదిదశలో ఉన్న సోలుం ఇండియా హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ పురోగతి సమీక్షలో భాగంగా సోలుం కంపెనీ లిమిటెడ్ చైర్మన్ ఢ సీఈఓ సుంఘో జున్ మంగళవారం తొలిసారిగా శ్రీసిటీ సందర్శించారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సుంఘో జున్‌కు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా ఎలా అభివృద్ధి చెందిందో వివరించారు. శ్రీసిటీ, సోలుం సంస్థ భాగస్వామ్యం భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందడానికి ఊతం ఇస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీసిటీ పెట్టుబడిదారుల అనుకూల విధానాలు, ఆధునిక మౌళిక సదుపాయాలు, సమర్థ నిర్వహణను సుంఘో జున్ ప్రశంసించారు. అంతర్జాతీయ





పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారం మరియు శ్రీసిటీ అందిస్తున్న సౌకర్యాలను ఆయన అభినందించారు. శ్రీసిటీలో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.268 కోట్ల పెట్టుబడితో సోలుం ఇండియా హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ దేశంలో తన రెండవ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడటంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధికి దోహదం కానుంది. ఈ ప్లాంట్‌లో 3-ఇన్-1 టీవీ బోర్డులు, సర్వర్ పవర్ సప్లైలు, ఈవీ ఛార్జర్ భాగాలు, కంట్రోల్ యూనిట్లు, ఎలక్ట్రానిక్ షెల్ఫ్ లేబుల్స్ (ఐఎూం) వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు తయారు చేయనున్నారు. దీంతో పవర్ మాడ్యూల్స్ మరియు ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ తయారీలో సోలుం సంస్థ గ్లోబల్ మార్కెట్ లో మరింత బలపడనుంది.

## శ్రీకాళహస్తి నల్లగంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించిన దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బహు దూర్‌పేట శ్రీ శ్రీ శ్రీ నల్లగంగమ్మ తల్లి జాతర సందర్భంగా నల్ల గంగమ్మ అమ్మవారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మంగళవారం సారెను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆనవాయితీగా ఈ జాతరకు సారె సమర్పించడం ఆనందంగా ఉందని, దీన్ని ఇలానే కొనసాగిస్తామని, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధితో పాటు అనుబంధ ఆలయాలు, పరిసర ప్రాంతాల ఆలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల గంగమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ కంఠా రమేష్ , ఆలయ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116




## రేపు వైకాపా ఆవిర్భావ దినోత్సవం

**తడ, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వసంతాలు పూర్తి చేసుకొని రేపు 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గం పరిశీలకులు కిలివేటి సంజీవయ్య పిలుపు మేరకు తడ మండలం అధ్యక్షులు మరియు తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం ఆధ్వర్యంలోలి12.03.2026వ తేదీ (గురువారం) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తడ మండలం తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని బోడి లింగాల పాడు వద్ద నున్న దివంగత మహానేత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రంగులు వేశారు. పై కార్యక్రమం లో తడ మండలం ఉపాధ్యక్షులు మొలవాయుల రమేష్ రెడ్డి, తడ వైస్ ఎంపీపీ చిన్నప్పన్ రమేష్, సూళ్లూరుపేట నియోజకవర్గం ఎస్ సీ సెల్ అధ్యక్షులు తడ రాజ్ కుమార్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు ఉచ్చురు మునస్వామి రెడ్డి, తడ మండలం క్రిస్టియన్ మైనారటీ అధ్యక్షులు తుమ్మ జాన్ శశికుమార్, తడ మండల యూత్ అధ్యక్షులు తిరుమల రెడ్డి, తడ మండలం ఎస్ సి సెల్ అధ్యక్షులు రవి, తడ మండలం రైతు వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,రాజేష్, ఆర్టీఐ వింగ్ తడ మండలం జేడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్లీనింగ్ సిబ్బందే సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం పి కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పటల్ క్లీనింగ్ చేసే వ్యక్తి రోగు లకు బీపీ చెక్ చేయడం జరుగుతుంది వైద్య అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇలా జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై దృష్టి సాధిం కాలనీ స్థానికులు కోరుతున్నారు.

## సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలి ం ఎంపీపీ

**గుడిపాల, మేనేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి తెలిపారు. మండలంలో అధికారులతో నిర్వహిం చిన సమన్వయ సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శిరీష, ఎస్సై రామ్మోహన్, సింగిల్ విండో చైర్మన్ దేవపత్ని ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా సచివాలయ సిబ్బంది, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించిన భూసంబంధిత సమస్యలు, పట్టాదారుల వివరాలు, ధరణి సేవలు వంటి అంశాల్లో ప్రజలకు వేగంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తున్నారని తెలిపారు. నేరాల నియంత్రణకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



## సావిత్రిబాయి పూలే - సామాజిక విప్లవ జ్యోతి : తెలుగుదేశం నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మహిళా హక్కుల సాధనకు విద్య ఒక్కటే సరైన ఆయుధం అని, అణచివేతకు గురైన మహిళా శక్తిని ఆధునిక విద్య ద్వారానే విముక్తి చేయాలని సామాజిక ఉద్యమం చేసిన సావిత్రీ బాయి పూలే ఒక సామాజిక విప్లవ జ్యోతి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి , వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి కొనియాడారు. అణగారిన వర్గాలను అటు సామాజికంగా, ఇటు రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకు రావడానికి విశేషంగా కృషి చేసిన స్వర్గీయ మహాత్మా జ్యోతి రావు పూలే వారి సహ ధర్మచారిణి క్రాంతి జ్యోతి సావిత్రీ బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వ ర్యంలో శ్రీకాళ హస్తి పట్టణం, 18 వ వార్డు పరిధిలోని స్థానిక పూసల వీధి కూడలిలో పూలే చిత్రపటానికి పూజలు చేసి, నివాళులు అర్పించారు. సామాజిక రుగ్మతల నుండి మహిళా లోకాన్ని విముక్తి చేయడానికి, లింగ వివక్షకు వ్యతిరేకంగా మహిళలను చైతన్య పరచి, పితృస్వామ్య వ్యవస్థ నిర్మూలన చేసి మహిళా సాధికారత సాధించడమే లక్ష్యంగా శ్రీమతి సావిత్రి బాయి పూలే 1852 వ సంవత్సరంలో సేవా మండల్ అనే సంఘాన్ని స్థాపించి మహిళా హక్కుల సాధన కోసం పోరాడిందని తెలిపారు. అగ్ర వర్ణ దురహంకారపు కులవ్యవస్థ కారణం గా అన్యాయానికి గురైన ఎంతోమంది బాలికలు అతిచిన్న వయసులోనే వైధవ్యం అనుభవించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి, పూలే దంపతులు 'సత్యశోధక్ సమాజ్' ప్రారంభించి బాల్య వివాహాల నిర్మూలనకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతువు పునర్వివాహాల కొరకు బలమైన సామాజిక ఉద్యమం నడిపారని కొనియాడారు. అతి భయం కరమైన కరువు, ప్లేగు వ్యాధి కారణంగా అతలాకుతలం అయిన మహా రాష్ట్ర ప్రజానీకానికి అండగా నిలిచి, వారి కోసం జోలెపట్టి విరాళాలు సేకరించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి ప్లేగు వ్యాధి బారిన పడిన రెండు వేల మంది చిన్నారుల బాగోగులు చూసుకున్న తొలితరం సామాజిక దేవుళ్ళు పూలే దంపతులని కొనియాడారు. ప్లేగు వ్యాధి బారిన పడిన వేలాది మంది బడుగు బలహీన వర్గాల వారి పిల్లలకు చికిత్స అందిస్తూ, దురదృష్టవశాత్తు అదే ప్లేగు వ్యాధి బారిన పడి, సావిత్రీ బాయి స్వర్గస్తుల వ్వడం అత్యంత విచారకరం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్ల మెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, టి.యున్.టి.యు.సి. తిరుపతి పార్లమెంటు నాయకులు వెంకటరమణ, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, సోంపల్లి మురళీ నాయుడు, హరి, సయ్యద్ అహ్మద్, సులేమాన్, మహమ్మద్ రఫీ, ఆనంద్, నూర్ మొహమ్మద్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## జనసేన 'ఉద్యమి' సభ్యత్వం ఒక బాధ్యత

**- క్రియాశీలక సభ్యత్వాల్లో ప్రజలందరు భాగస్వామ్యం కావాలి**
**- సభ్యత్వ గడువు మార్చి 17 వరకు పెంపు**
**- జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వం కేవలం ఒక రాజకీయ పార్టీ మెంబర్షిప్ కాదని, ఇది ఒక బాధ్యత, ఒక నిబద్ధత, ఒక సంకల్పం అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం అన్నారు. పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేశాలు మేరకు .సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ సమక్షంలో ఇప్పటి వరకు మండలంలో 800 పై చిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం మంచిగా మారాలి, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలి, రేపటి తరానికి విలువలతో కూడిన భవిష్యత్తు ఉండాలనే ఆలోచనతో యువత జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి, నిస్వార్థ సేవా భావం, సామాన్య ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు ప్రతి ఒక్కరికీ ఎంతో ప్రేరణనిస్తాయన్నారు. రాజకీయాలు అంటే కేవలం పదవులు కాదని, ప్రజల కోసం నిలబడటం, సమస్యలపై స్వరం వినిపించడం, అన్యాయం జరిగితే ప్రశ్నించడం అనే నమ్మకం తనకుందన్నారు.ఆ నమ్మకానికి ఈ 'ఉద్యమి' సభ్యత్వం ఒక మొదటి అడుగు అని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మనమే మారాలని, మంచి నాయకత్వం రావాలంటే మంచి ఆలోచనలతో ముందుకు వచ్చే యువత అవసరమన్నారు. అందుకే సమాజం బాగుపడాలని కోరుకునే ప్రతి ఒక్కరూ, మార్పు కోసం ఎదురు చూస్తున్న ప్రతి యువకుడు, యువతి కూడా 'ఉద్యమి' సభ్యత్వం తీసుకుని ఈ మార్పు ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ముందడుగు వేస్తేనే నవ సమాజం సాధ్యమవుతుంది అన్నారు. మన శక్తి, మన ఐక్యతే మన బలమని, కలిసికట్టుగా నడిచి, బాధ్యతగా పనిచేసి, భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు.అదేవిదంగా పార్టీ అధిష్టానం మేరకు క్రియాశీలక సభ్యత్వాలు గడువు మార్చి 17 వరకు పెంచడం జరిగిందన్నారు.మండలంలో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు పెద్ద ఎత్తున గ్రామల్లో ప్రచారం చేసి సభ్యత్వాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### తాతల భూములను మాయం చేశారు

## న్యాయం చేయండి.. లేకుంటే ఆత్మహత్యే శరణ్యం

**- తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు**

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మా తాతల కాలం నాటి భూములను రెవెన్యూ రికార్డులలో కొందరు అక్రమంగా మాయం చేశారని ఆరోపిస్తూ బాధితులు మంగళవారం రొంపిచెర్ల తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని చిచ్చిలివారి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరపల్లి గ్రామానికి చెందిన కల్పన, స్వాతి, కీర్తి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. బాధితుల వివరాల ప్రకారం.. కుమ్మరపల్లి గ్రామానికి చెందిన మూరే బోడి రెడ్డి, మూరే నల్లప్పరెడ్డి అన్నదమ్ములు. బోడి రెడ్డి వివాహం చేసుకోకుండానే మరణించగా, కుటుంబానికి చెందిన ఉమ్మడి ఆస్తి మొత్తం నల్లప్పరెడ్డి పేరుతో ఉండేదని తెలిపారు. అనంతరం నల్లప్పరెడ్డి మరణించడంతో ఆయనకు ఉన్న నలుగురు కుమారుల మధ్య ఆస్తిని సమభాగాలుగా పంచుకోవాల్సి ఉందని చెప్పారు. అయితే తమకు రావాల్సిన సుమారు 8 ఎకరాల భూమిని తమ పెద్ద నాన్న కుమారులు తమకు తెలియకుండా రెవెన్యూ రికార్డుల్లో ఆన్‌లైన్‌లో తమ పేర్లకు మార్చుకున్నారని బాధితులు ఆరోపించారు. ప్రస్తుతం తమ తండ్రి రమణారెడ్డి పేరుపై కేవలం 1.70 సెంట్ల భూమి మాత్రమే రికార్డుల్లో చూపుతున్నారని తెలిపారు. ఈ విషయంపై గత పదేళ్లుగా అధికారుల వద్ద ఫిర్యాదులు చేస్తూ న్యాయం కోసం తిరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు సరైన పరిష్కారం లభించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ దృష్టికి పలు మార్లు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. అయితే మండల తహసీల్దార్ మాత్రం పట్టనట్టు వివరిస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట చంటి బిడ్డను కూర్చొని పెట్టుకొని కూర్చున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరగకపోతే తమకు ఆత్మహత్యే శరణ్యం అన్నారు.



## తెదేపా తాడిమడు అధ్యక్షులుగా కల్లూరు శ్రీనివాసులు



**చిట్టమూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ తాడిమేడు పంచాయతీ అధ్యక్షులుగా కల్లూరు శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఆమేరకు ఎన్నికైన శ్రీనివాసులు స్థానిక సర్పంచ్ ఈదురు సుందరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కల్లూరు మణితో కలిసి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను గూడూరులో, ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడును చిట్టమూరులో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలు, పూలమాలతో సన్మానించి, సత్కరించారు. కేటాయించిన పదవిని బాధ్యతాయుతంగా నిర్వర్తించి, పార్టీ ప్రతిష్టకు పని చేస్తామన్నారు.

## ప్రభుత్వ భూముల్లో ప్రవేశిస్తే చర్యలు తప్పవు :తహసిల్దార్ రామయ్య

### – మేజర్ న్యూస్ ఎఫెక్ట్

**చిట్టమూరు మేజర్ న్యూస్ :** చిట్టమూరు మండలం బురదగాలి కుమ్మరిపాలెం పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ, పోరంబోకు భూముల్లో ఎవరైనా ప్రవేశించినా,ఆక్రమించినా చర్యలు తప్పవని తహసిల్దార్ రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం తీరంలో భూమాఫియా ఇష్టారాజ్యం శీర్షికన నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన కథనానికి స్పందించారు. కుమ్మరిపాలెం పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ, పోరంబోకు భూములను ఆక్రమించినా, ఆయా భూముల్లో కట్టెలు నరకడం చేపట్టినా చర్యలు తప్పవని కూడా ప్రకటనలో పేర్కొన్నారు. ఆమేరకు ఆయా భూముల్లో ఎవరు ప్రవేశించకూడదని బోర్డులు ఏర్పాటు చేశారు.



## పట్టాదారు పాస్ పుస్తకాల్లో చిన్న తప్పు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలి

### – జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రప్రసాద్

**కార్వేటినగరం: మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులు లేకుండా చేయడం కోసం ప్రస్తుతం స్పెషల్ డ్రైవ్ చేపట్టిందన్నారు. వీఆర్వోలు సర్వేయర్లు క్షేత్రస్థాయిలో గ్రామాలకు పెళ్లి పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఫోటోలు సరిగ్గా కనబడకపోవడం లేదా పూర్తిగా ఫోన్ నెంబరు ఆధార్ నెంబరు సరి చేయడం తదితర వాటన్నింటిని గుర్తించి తాసిల్దార్ లాగిన్‌లో సరి చేయాలన్నారు అలాగే విస్తీర్ణం లో తేడా జాయింట్



ఎల్పీఎంలు ఏమైనా ఉన్నట్లయితే వాటికి మ్యుటేషన్లు కట్టించి సరి చేయించి పాస్ పుస్తకాలు అన్ని కరెక్ట్ గా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు అలాగే రికార్డుల డిజిటలైజేషన్ సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు పి జి ఆర్ ఎస్ పిటిషన్లు రెవెన్యూ గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను వీఆర్వోలను స్వయంగా అడిగి  తెలుసుకున్నారు అలాగే రీసర్వేని పకడ్బందీగా జరిగేటట్లు చూసుకోవాలని రిజర్వేపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు కార్వేటినగరం శుద్ధగుంట  వద్ద భూ సమస్యను పరిశీలించి ఇరువర్గాలతో మాట్లాడారు. కార్యాలయంలో ప్రస్తుతం డిజిటలైజేషన్ చేస్తున్న రికార్డులను పరిశీలించి పకడ్బందీగా ఎలా చేయాలో సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు ఇందులో తాసిల్దార్ కే నాగరాజు డిప్యూటీ తాసిల్దార్ లోకేష్ రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ స్వరూప రాణి సర్వేయర్ మార్ కొండయ్య ఆర్ ఐ టి నరసింహులు వీఆర్వోలు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన  మహిళ చికిత్స పొందుతూ మృతి



**కార్వేటినగరం: మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం తురక మిట్ట వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. కార్వేటినగరం చాకలి వానికుంట గిరిజన కాలనీ కి చెందిన శోభ తరుణ్ తమ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనంపై పల్లి పట్టుకు వెళుతుండగా, తురకమిట్ట వద్ద మరో ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న శోభ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతిచెందిన శోభ భర్త తరుణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తేజస్విని తెలిపారు.

## జాతరలో గుండాట (జూదం)పై పోలీసుల డేగ కన్ను

### – ఎస్పి ప్రత్యేక దృష్టి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పోలేరమ్మ జాతర సందర్భంగా జాతర గ్రామంలో జూదం (గుండాట) నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసు వర్గాల సమాచారం. డివిజన్ పరిధిలోని తూర్పుకనుపూరు గ్రామంలో మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ జాతరకు జిల్లా నలు మూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారు. ఈ సందర్భంగా జాతర గ్రామం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది.

దీన్నే సొమ్ము చేసుకునేందుకు జూదరులు పెద్ద సంఖ్యలో ఇక్కడకు తరలి వచ్చి జాతర మాఢ వీధులకు సమాంతరంగా గుండాట, నంబర్లాట, మూడు ముక్కలాట తదితర జూదం నిర్వహణకు సన్నద్ధమైనట్లు సమాచారం. గుండాట సంక్రాంతి, జాతరలు, ఇతర ప్రముఖ పండుగలలో రాష్ట్రం నలుమూలల నుంచి నిర్వాహకులు ఒక చోటు నుంచి మరో చోటుకు తరలి వస్తుంటారని తెల్సింది. ఏ ప్రాంతంలో పండుగలు జరిగితే ఆ ప్రాంతంలోని ఉండే జూదం నిర్వహకులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే జూదరులకు ఆశ్రయం ఇస్తూ ఉంటారని సమాచారం. దాంతో ఇప్పటికే జాతర గ్రామంలో గుండాట నిర్వహణకు జూదరులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెల్సింది. గతంలో ఈ ప్రాంతంలో జూదం నిర్వహణలో రాటుదేలిన వ్యక్తులు ఉండడంతో వారి అనుచరులు ఈ సారి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెల్సింది. కొద్ది కాలంగా ఈ ప్రాంతంలో గుండాట నిర్వహణపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తుండగా జాతర సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమ్మత్తం అవుతన్నట్లు తెల్సింది. గుండాట నిర్వహణకు పెద్ద మొత్తంలో చేతులు మారుతున్నట్లు తెల్సింది. అయితే జాతర ఏర్పాట్లపై సోమవారం రాత్రి తూర్పుకనుపూరు గ్రామం వచ్చిన ఎస్పి అజిత వాజెండ్ల ప్రత్యేకంగా సమీక్ష న ఇర్వహించినట్లు తెల్సింది. జాతర గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని ఆదేశించినట్లు తెల్సింది. జాతర గ్రామంలో మద్యం విక్రయాలు, జూదం నిర్వహణపై ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. గుండాట నిర్వహణకు కొందరు నేర చరితులు ఒకటిగా తయారై పోలీసులతోనూ చర్చలు జరిపినట్లు తెల్సింది. దీనిపై పోలీసులు ఏ విధంగా స్పందించింది నేటి నుంచి భక్తులు రద్దీ ఎక్కువైన తర్వాతగాని తెలియదని పేర్కొంటున్నారు. మరోపక్క ఎస్పి జాతర గ్రామంలో జూదం నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచారన్న సమాచారంతో పోలీసుల్లోనూ గుబులు రేపుతున్నట్లు తెల్సింది.

## సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణం అభివృద్ధిలో భాగంగా మొదటి రెండవ పట్టణాల పరిధిలో సెంట్రల్ లైటింగ్‌ను ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ప్రారంభించారు. మంగళవారం మద్యాహ్నం వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన స్విచ్ ఆన్‌చేసి విద్యుత్ దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ గూడూరు పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉన్న పట్టణంలో పేరుకు పోయిన సమస్యలను ఒక్కోటిగా పరిస్కరిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో 16వ నంబర్ జాతీయ రహదారి కూడలి నుంచి సంగం థియేటర్ సర్కిల్ వరకు సెంట్రల్ లైటిందగ్ ప్రారంభించగా నేడు రెండవ పట్టణం చివరకు



ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న నాగాలాండ్ ఐపీఎస్ అధికారి పి. రమణీయ దంపతులు

**తిరుపతి,మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని నాగాలాండ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి, దిమాపూర్ ఎస్పీ పి. రమణీయ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విరామ సమయంలో తన ధర్మపత్ని డాక్టర్ ఐశ్వర్యతో కలిసి ఆయన స్వామివారిని సందర్శించారు. మొదట వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ఈ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వీరికి ఆశీర్వచనం పలికి,



తీర్థప్రసాదాలను అందజేశారు. పి. రమణీయ (2021 బ్యాచ్ ఐపీఎస్ అధికారి) ప్రస్తుతం నాగాలాండ్ క్యాడర్‌లో దిమాపూర్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన భార్య డాక్టర్ ఐశ్వర్యతో కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల రమణీయ మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఆలయ అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోలబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎంఆర్‌ఎఫ్ సహాయం అందించడంలో ఎటువంటి పక్షపాతం లేదని అవసరమైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు మునుపు చిల్లకూరు ఎంపిడిఓ గోపీనాథ్ మండలంలోని సచివాలయాలకు ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటాలను అయా సచివాలయ భాద్యులకు ఎంఎల్ఏ అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అబ్దుల్ రహీమ్, లీలావతి, శ్రావణి, శైలజ, భారతమ్మ, శివకుమార్, దార ప్రమీల, జలీల్‌అహ్మద్, మోహన్‌రెడ్డి, మధుయాదవ్, కృష్ణమూర్తి, జానకిరామిరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.






## తృటిలో తప్పిన ప్రమాదం

పుత్తూరు మేజర్ న్యూస్ : వడమాల పేట మండలం అంజేరమ్మ కణం దేవాలయం వద్ద మంగళవారం సాయంత్రం 4, 30 గంటల సమయంలో చిన్నపాటి రోడ్డు ప్రమాదం జరిగింది. దేవాలయం వద్ద నిలిపి ఉంచిన టూరిస్ట్ బస్సును ఒక కారు ఢీ కొట్టింది. ఆ తరువాత మరో కారు కూడా అదే కారును ఢీకొనడంతో వరుసగా మూడు వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో రెండు కార్లు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు .సంఘటన సమయంలో దేవాలయం వద్ద ఉన్న స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానికులు వాహనాలను పక్కకు తరలించి ట్రాఫిక్ ను సర్దుబాటు చేశారు. ఈ ప్రమాదం పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్ని కాపాడుకుందాం..

## -ప్రైవేటీకరణ విధానాలను ప్రశ్నిద్దాం : బండి చలపతి పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యను వ్యాపారంగా మార్చేసిన పాలకులను నిలదీసి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడుకుందామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎస్వీయూలోని అన్నమయ్య భవన్ నందు మంగళవారం యూనివర్సిటీ ఇంచార్జ్ చిన్న అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ విద్యావ్యవస్థను కాషాయీకరణ వైపు నడిపిస్తుందన్నారు. విద్యా వ్యవస్థలో శాస్త్రీయ భావనలకు తిలోదకాలు ఇస్తోందని. ఇందులో భాగంగానే నూతన విద్యావిధానం పేరుతో విద్యను పూర్తిగా ప్రభుత్వ రంగం నుంచి దూరం చేసి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో వ్యాపార సరుకుగా మార్చిందని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యా సంస్థలన్నీ సర్టిఫికెట్లు అమ్ముకునే కేంద్రాలుగా మారిపోవడం దారుణమన్నారు. ప్రఖ్యాతి చెందిన వర్సిటీల్లోనే, భూత వైద్యం, జోతిష్యం, వాస్తు వంటి మూడనమ్మకాలే పీజీ కోర్సులుగా ప్రవేశ పెట్టబడుతున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చన్నారు. యూనివర్సిటీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆయా వర్సిటీల పేరు ప్రతిష్టలను మంటగలుపుతోంది అన్నారు. కార్పోరేట్ యాజమాన్యాల మోచేతి నీళు తాగాల్సిన స్థితి ప్రభుత్వ యూనివర్సిటీలకు దాపురించిందని ఆవేధన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు ఉన్న స్వయంప్రతిపత్తి నీరుగారిపోయిందని, రాజకీయ జోక్యం ఎక్కువైంది. పాలకమండళ్ల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం పెరిగిపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి యూనివర్సిటీలో 85 శాతం ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీంతో చాలా విభాగాలు మూతపడుతున్నాయని, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్న ధ్యాసే ప్రభుత్వానికి లేకుండా పోవడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16, 17 తేదీలలో విశాఖపట్టణంలో రాష్ట్ర స్థాయి యూనివర్సిటీల కన్వెన్షన్ నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్, నగర కార్యదర్శి కార్యదర్శి వినయ్, శివరామకుమారి వెంకటేష్, రవి, అజయ్, లిఖిత్, పవన్, దినేష్, వెంకటేష్, నంద పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** మహిళల అక్షర జ్యోతి, భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూ లే గారి వర్ధంతి కార్యక్రమం స్థానిక ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావేత్త డాక్టర్. టి. రఘునాథ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో భాగంగా స్త్రీ విద్య కూ,అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నప్పుడే మన జీవితంలో వెలుగులు నింపే అవకాశం ఉందని, అలాంటప్పుడు మూఢాచారం వదిలి స్త్రీ కి చదివే అవకాశం ఇవ్వాలని జీవిత కాలం అహర్నిశలు పోరాటం చేసిన భర్త, సంఘం సంస్కర్తలి లిమహాత్మా జ్యోతి రావ్ పూ లే లిలి ప్రోత్సాహం ద్వారా చదువుకొని స్త్రీ ఉపాధ్యాయురాలు గా మారింది. దీంతో ఆనాడు సంఘం లోని దురాచారం లను ఖండించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఘనత వారిది. అప్పుడే మహిళా విద్య కొరకు 52 పాఠశాలలు, వసతి సౌకర్యాలు కల్పించారు.స్త్రీల పట్ల లింగ వివక్ష, అంటరానితనం, భౌతిక దాడులు, అవమానం, అసమానతలు విపరీతంగా ఉన్న సమయంలో ఎదుర్కొనే ధైర్యం చెప్పారు. అలాగే లిలి మహిళా సేవా మండలి ,సత్య శోధక సమాజం, వంటివి స్థాపించారు. సావిత్రి బాయి గొప్ప ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా సంఘ సంస్కర్త, రచయిత్రి పావన కాశి, శుభోద రత్న అనే కవితా సంపుటి రచించబడి ఆఖరికి 1896-97 మధ్య మహారాష్ట్ర లో సంభవించిన కరువు వ్యాధులు వచ్చాయి. అందులో ప్లేగు వ్యాధి సోకిన వారికి ప్రత్యక్షంగా తన స్వ హస్తాలతో మానవతా దృక్పథం తో సేవలు చేస్తూ అదే ప్లేగు వ్యాధి సోకి 1897- మార్చ్-10 వ తేదీ మరణించారు. నేటికీ స్త్రీలు విద్యారంగంలో ఎదుగుదల కు పునాది, ఒక మూల స్థంభం ఆమె జీవితం. విద్య, సామాజిక పరంగా పోరాడుతున్న పోరాట యోధు రాళ్ల కు పూలె సావిత్రిభాయ్ త్యాగాలు ఆదర్శం.చిరస్మరణీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో విలేఖరి జి. నూరేషా, బర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి వి. సుధాకర్ రెడ్డి, శ్రీనివాసా ఫోటో స్టూడియో అధినేత మల్లేపల్లి వెంకటేష్, ఆసరా సభ్యులు ఓబులేసు, యువ రైతు వి . హరినాథ్ రెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

# దివ్యాంగులు,వయోవృద్ధుల కోసం మార్చి 12న సహాయక పరికరాల గుర్తింపు శిబిరం

## - సత్యవేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్



**సత్యవేడు, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మార్చి 12వ తేదీన దివ్యాంగులు,వయోవృద్ధుల కోసం సహాయక పరికరాల గుర్తింపు శిబిరం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు కృత్రిమ అవయవాల తయారు సంస్థ(అలిమ్కో) ఆధ్వర్యంలో సహాయక పరికరాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో శిబిరంలో దివ్యాంగులకు,వయోవృద్ధులకు వారి శారీరక అవసరాన్ని అనుసరించి గుర్తించిన వారికి కొంతకాల వ్యవధిలోనే సహాయక పరికరాలను పంపిణీ చేస్తారన్నారు.ఇందులో ప్రధానంగా చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు,బ్యాటరీ ట్రై సైకిల్,మూడు చక్రాల సైకిల్, ఎంఎస్ కిడ్స్, అందుల చేతి వాచి,వాయిస్ ఫోన్,లెప్రసీ వ్యాధి నయమైన వ్యాధిగ్రస్తులకు కిట్లు తదితర ఉపకరణాలు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. సత్యవేడు, బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం మండలాలకు సంబంధించిన దివ్యాంగులు, వయోవృద్ధులు ఈ శిబిరానికి హాజరై వారి భౌతిక అవసరాలు బట్టి జీవన సహాయ పరికరాల కోసం నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## రిజిస్ట్రేషన్ శాఖ చిత్తూరు జిల్లా ఉద్యోగులు సంఘం అధ్యక్షులుగా బంగారు పాళ్యం సబ్ -రిజిస్టార్ యం.యోగానంద్ ఏకగ్రీవం

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా బంగారుపాళ్యం సబ్ – రిజిస్టర్ ఎం యోగానంద్ సోమవారం ఏకగ్రీవంగా నియమితులైనారు. సీనియర్ అసిస్టెంట్ విజయ్ కోశాధికారిగా నియమితులైన శుభ సందర్భంగా బంగారు పాళ్యం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో బంగారు పాళ్యం సబ్ -రిజిస్టార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా పుష్ప గుచ్చం అందచేసి శాలువాలు కప్పి సన్మానించడమైనది. ఈకార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పద్మనాభ పిళ్లై,ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ లాల్, కార్యదర్శి సురేష్, కోశాధికారి సుజాత, సభ్యులు ప్రసాద్, రాజా,చిన్నమ్మ, శివ, స్టాంప్ వెండర్స్ దినేష్, అభిరామ్, ఈశ్వర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలపై వెంటనే స్పందించాలి

### - ఎంపీడీవో ఏపీఆర్ కుమార్



**శాంతిపురం, మేజర్ న్యూస్:** రానున్న వేసవి కాలమును దృష్టిలో పెట్టుకుని శాంతీపురం మండలములోని అన్ని గ్రామాలలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉండకూడదని గ్రామ స్థాయిలో పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ సహాయకులు క్షేత్ర పరిశీలన చేసి అవసరమైన చోట్ల కొత్త బోర్లు వేయుట, మరమ్మత్తులు వున్నచో వెంటనే తెలపాలని ఏపీఆర్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయము, శాంతీపురం నందు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ సహాయకులతో వివిధ అంశాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు హెచ్.ఎన్.ఎస్ ఎస్ హంద్రీనీవ కాలువ వలన శాంతీపురం మండలములో సుమారు 30 చెరువులు నిండినది, ఈ చెరువులకు దిగువ వున్న గ్రామాలలో గల బోర్లు రీ చార్జ్ కాబడినది. హెచ్ ఎన్ ఎస్ ఎస్ హంద్రీనీవ కాలువకు ఎగువ వున్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ అధికారులకు తెలియజేశారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం హాస్టళ్లలో నాసిరకమైన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్సిటీలో తీవ్రమైన నీటి కొరత నెలకొనడం, విద్యార్థులకు అందిస్తున్న చపాతి, పుల్కా, వైట్ రైస్ తో పాటు కర్రీల నాణ్యత చాలా దారుణంగా ఉండడం అత్యంత ఆందోళనకరమైన విషయం అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి వచ్చిన రెండువేల మంది విద్యార్థులకు కనీస వసతులు కూడా అందించలేకపోవడం విశ్వవిద్యాలయ పరిపాలన వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల నిర్వహణకు ఇస్తున్న ప్రాధాన్యత విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి వీసీ ఇవ్వకపోవడం దారుణమైన విషయమని మండిపడ్డారు. విద్యార్థులు అర్ధరాత్రి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ఆహారం ఎంత అధ్వానంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్, యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోతే విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి సీపీఎం పార్టీ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తుందని హెచ్చరించారు.

# మామిడి పిందె దశలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..

## - ఉద్యాన శాఖ అధికారి లక్ష్మీ ప్రసన్న



**యాదమరి, మేజర్ న్యూస్:** మామిడి తోటల్లో అధిక దిగుబడి సాధించాలంటే పిందె దశలోనే రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ఉద్యాన శాఖ అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం యాదమరి మండలం కొట్టాలం గ్రామంలో మామిడి రైతులకు మామిడి సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన శాఖ అధికారి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.మామిడి పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ చర్యలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి తోటలలో తేనె మంచి పురుగు మరియు తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది. వీటి నివారణకు బ్లూ ప్రో ఫెజిన్ ం ఆసిపేట్ 1 గ్రామ్ / లీటర్ కలిపి పిచ్చిగారి చేసుకోవాలి అని సూచించారు. కాయలు వృద్ధి చెందే దశలో నిమ్మకాయ సైజు ఉన్నప్పుడు కాయలకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మామిడిలో పూత నుండి కాయ కూత వరకు తీసుకోవలసిన సస్యరక్షణ పై అవగాహన కల్పించారు. 1.పూ మొగ్గ దశ లో మొదటి దఫా క్లోరో పైరిఫోస్ 1.6 మి.లి మరియు మాంకోజెబ్ 2గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. 2.. పచ్చి పూత దశ లో బ్యుప్రో ఫెజిన్ 1.5 మి లీ ం హెక్సా కో నజోల్ 2 మి లీ ం అజాడిరాక్టిన్ 2 మి లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 3.తెల్ల పూత దశలో ఎలాంటి మందులు స్ప్రే చేయరాదు. 4.నల్ల పూత దశలో బ్యూప్రో ఫెజిన్ ం అసిఫేట్ 1గ్రా /లీ ం థయోఫీనేట్ మిథైల్ 1గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. 5..కాయలు వృద్ధి చెందే దశ లో నిమ్మ కాయ సైజ్ ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని సూచించారు. అలాగే మామిడి లో పూత నుండి కాయ కోత వరకు తీసుకోవలసిన సస్య రక్షణ కరపత్రాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి లక్ష్మి ప్రసన్న, అగ్రికల్ అసిస్టెంట్ ప్రియ ,మామిడి రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే ఆశయాల సాధన అందరి బాధ్యత: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, మేజర్ న్యూస్ :** సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా మహిళ యూనివర్సిటీ సమీపంలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి మంగళవారం ఉదయం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు జరిగాయి. విద్యతో సమాజ మార్పు సాధ్యమని నమ్మి మహిళా విద్య కోసం జీవితాంతం పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రి బాయి పూలే అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. బీసీ, ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి సావిత్రి బాయి పూలే ఎంతో కృషి చేశారని ఆయన చెప్పారు. మహిళా విద్య, సామాజిక న్యాయం కోసం ఎన్నో అవమానాలు పొందినా ఆశయ లక్ష్య సాధనలో వెనకడుగు వేయని గొప్ప నాయకురాలు సావిత్రి బాయి పూలే అని ఆయన తెలిపారు. సావిత్రి బాయి పూలే ఆదాయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, అశోక్ సామ్రాట్ యాదవ్, అక్కినపల్లి లక్ష్మయ్య, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, చెంబకూరు రాజయ్య, కందాటి సురేష్ రెడ్డి, బుజ్జిబాబు, సుధాకర్, జగన్నాథం, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి అందుబాటుపై అధికారులతో సమీక్ష



**గుడిపాల, మేజర్ న్యూస్:** మండలంలో తాగునీటి సమస్యలు లేకుండా ప్రజలకు నిరంతరం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శిరీష తెలిపారు. గుడిపాల మండల కార్యాలయంలో తాగునీటి అందుబాటుపై అధికారులతో సమన్వయ సమావేశం ఎంపీడీవో శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో తాగునీటి పరిస్థితి, బోర్ల పనితీరు, పైపులైన్ మరమ్మతులు, నీటి ట్యాంకుల నిర్వహణ వంటి అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా వేసవి కాలం దగ్గరపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడైనా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శిరీష మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు తాగునీరు నిరంతరం అందేలా గ్రామ పంచాయతీ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఉప ఎంపీడీవో (పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి), పీడీఓలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రమాదేవి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌ను సీజ్ చేయండి..

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలోని స్థానిక భవాని నగర్ లో ఉన్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పలమనేరు మండలం జీడిమకుల పల్లికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్ తో తొమ్మిది రోజుల క్రితం హాస్పిటల్లో అడ్మిషన్ అయినప్పటికీ 3 లక్ష రూపాయలు యాజమాన్యం వసూలు చేయడం జరిగిందని వివరించారు. చివరకు ఠాగూర్ తరహా వైద్యం అందించి తల్లిపుస్తుల తాకట్టు పెట్టి హాస్పిటల్లో ఫీజు చెల్లించిన కుటుంబ సభ్యులు మరణించినప్పటికీ ఏమాత్రం మానవత్వం చెప్పుకుంటా 45 వేల రూపాయలు చెల్లించాలని మంగళవారం ఉదయం నుంచి మృతదేహాన్ని అంటిపెట్టుకొని దందా నడిపిన ఆసుపత్రి యాజమాన్యం ఏ మాత్రం మానవత్వం లేకపోవడంతో పాటు సంబంధిత ఎమ్మెల్యే ఫోన్ చేసిన స్పందించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడి డబ్బులు వసూలు చేసిన హాస్పిటల్ పై హాస్పిటల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వెంటనే విచారణ చేపట్టి హాస్పిటల్ పై విచారణ చేపట్టి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదల రక్తాన్ని జలగల్లాగా రక్తం తాగుతున్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. హాస్పిటల్ పై చర్యలు తీసుకొని పక్షంలో తాము ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దానికి తోడు జిల్లా వైద్యానికి శాఖ అధికారులు కూడా ప్రైవేట్ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించడం బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇంకనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చెప్పటాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తూ ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్-2025కు వ్యతిరేకంగా ఇంజనీర్ల ధర్నా




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్-2025 కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా తిరుపతిలో కూడా విద్యుత్ ఇంజనీర్లు నిరసన వ్యక్తం చేశారు.నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ మరియు ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మంగళవారం స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లంచ్ అవర్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ అమల్లోకి వస్తే విద్యుత్ పంపిణీ రంగంలో ప్రైవేటీకరణకు దారితీసే అవకాశం ఉందన్నారు.దీని వల్ల ప్రభుత్వ విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో పాటు వినియోగదారులపై అదనపు భారం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇంజనీర్ల భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ కు చెందిన డిస్కం కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యక్షుడు ఉయ్యాల రమేష్, జిల్లా కార్యదర్శి కుప్పయ్య,శాఖ కార్యదర్శి కే.జయప్రకాశ్, గుణశేఖర్, మహిళా ప్రతినిధి స్వాతి,వి.సతీష్, రమేష్,నరేంద్రతో పాటు ఇఇ లు వాసన్,జిఎంలు సుబ్బారావు,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ బాబులతో పాటు ఇతర ఇంజనీర్లు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలియన్ రాజు సహకారంతో తాగునీటి బోరు ఏర్పాటు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** పద్మ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో రేణిగుంట మండలం గుత్తివారిపల్లి పంచాయతీ, మోడివారి ఇండ్లు లో తాగునీటి బోరు ఏర్పాటు. కడప జిల్లా ఖాజీపేట పద్మ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో ఆషా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు సహకారంతో బోర్ వెల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ వేసవి లో పేద ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో తాగునీటి చేతి బోరును వేస్తున్నామని అన్నారు. గతంలో ఈ పంచాయతీలో 4 బోర్లు వేసామని, సర్పంచ్ మంజుల, మునస్వామి నాయుడు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు మునస్వామి నాయుడు మాట్లాడుతూ మండలంలో జూలియన్ రాజు పేద ప్రజల కోసం చేస్తున్న సేవలు వెలకట్టలేనవి అని అన్నారు. స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరలోనే తాగునీటి పైప్ లైను, వాటర్ ట్యాంక్ ను నిర్మిస్తామని తెలిపారు. సర్పంచ్ మంజుల మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనుకుంటా బోర్ వేస్తున్న రాజు సార్ కి మా గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం

**తిరుమల మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం అందింది. హైదరాబాద్ కు చెందిన కియోరా ఇఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ డా. కోడెల శివరామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విరాళాన్ని అందించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్రకు దాత విరాళం డీడీని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డా. కోడెల శివరామకృష్ణను టిటిడి ఈవో అభినందించారు.

**స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు నిర్దేశిత సమయంలోనే అనుమతి**

స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన భక్తులను వారికి కేటాయించిన స్లాట్ ప్రకారం నిర్దేశిత సమయంలోనే అనుమతించడం జరుగుతుందని టీటీడీ స్పష్టం చేస్తోంది. ఈ నిబంధనను సోమవారం నుండి టీటీడీ కఠినంగా అమలు చేస్తోంది. భక్తులు తమకు కేటాయించిన సమయానికంటే ముందుగా వచ్చి ఇబ్బంది పడవద్దు. అలాగే సమయం పాటించే భక్తులను ఇబ్బంది పెట్టవద్దు. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టీటీడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని తమకు కేటాయించిన సమయానికే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## టీటీడీ అడిషనల్ ఈఓను కలిసిన ఆర్టీసీ కడప జోన్ చైర్మన్



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరిని ఆయన కార్యాలయం నందు ఏపీఎస్‌ఆర్టీసీ కడప జోన్ చైర్మన్ పూల నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలలో భక్తులకు అందుతున్న సేవలు,రవాణా సౌకర్యాల మెరుగుదల వంటి పలు అంశాలపై ఇరువురు చర్చించారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అడిషనల్ ఈఓకు తెలియజేశారు. భక్తులకు సౌకర్యవంతమైన కాలుష్య రహిత రవాణా సేవలను అందించడానికి తిరుమలలో ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ బస్సు డిపో ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన స్థలాన్ని తిరుమలలో కేటాయించాలని అడిషనల్ ఈవో కు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన అడిషనల్ ఈవో సంబంధించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రమాదేవి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వెంటనే సీజ్ చేయండి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని స్థానిక భవాని నగర్ లో ఉన్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పలమనేరు మండలం జీడిమకుల పల్లికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్ తో తొమ్మిది రోజుల క్రితం హాస్పిటల్లో అడ్మిషన్ అయినప్పటికీ 3 లక్ష రూపాయలు యాజమాన్యం వసూలు చేయడం జరిగిందని వివరించారు. చివరకు ఠాగూర్ తరహా వైద్యం అందించి తల్లిపుస్తుల తాకట్టు పెట్టి హాస్పిటల్లో ఫీజు చెల్లించిన కుటుంబ సభ్యులు మరణించినప్పటికీ ఏమాత్రం మానవత్వం చెప్పుకుంటా 45 వేల రూపాయలు చెల్లించాలని మంగళవారం ఉదయం నుంచి మృతదేహాన్ని అంటిపెట్టుకొని దందా నడిపిన ఆసుపత్రి యాజమాన్యం ఏ మాత్రం మానవత్వం లేకపోవడంతో పాటు సంబంధిత ఎమ్మెల్యే ఫోన్ చేసిన స్పందించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడి డబ్బులు వసూలు చేసిన హాస్పిటల్ పై హాస్పిటల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వెంటనే విచారణ చేపట్టి హాస్పిటల్ పై విచారణ చేపట్టి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదల రక్తాన్ని జలగల్లాగా రక్తం తాగుతున్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. హాస్పిటల్ పై చర్యలు తీసుకొని పక్షంలో తాము ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దానికి తోడు జిల్లా వైద్యానికి శాఖ అధికారులు కూడా ప్రైవేట్ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించడం బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇంకనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చెప్పటాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తూ ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అల్లా దయ ముస్లింలపై ఎల్లప్పుడూ ఉండాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరపతి, మేజర్ న్యూస్ :** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా గాలి వీధి షాదీమహల్ లో మంగళవారం రాత్రి ముతవల్లి ఇస్మాయిల్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. గాలివీధి రబ్బానీ మసీద్ లో నమాజ్ తరువాత ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే, గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మలు పాల్గొని ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మైనార్టీ సోదరలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండటం ద్వారా స్వియనియంత్రణ, స్వియక్రమశిక్షణ అలవడుతుందని ఆయన చెప్పారు. అలాగే జకాత్



అనుసరించడం వల్ల తమ సంపదలో కొంత దానం చేసే గొప్ప సంస్కృతిని రంజాన్ మాసం గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదరులపై అల్లా దయ మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఎస్ కే బాబు, తిరుపతి సిటీ ఛాంబర్ వ్యవస్థాపకులు అయూబ్ ఖాన్, సహాయ ముతవల్లి ఎస్ కే బాబు, టైలర్ బాబు, మస్తాన్, నూరుల్లా, ఇమామ్, హబీబ్, మునాఫ్, టిడిపి నగరం మహిళా అధ్యక్షురాలు బ్యాంక్ శాంతమ్మ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆముదాల వెంకటేష్,ఆముదాల తులసి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జేకే రాయల్, నీలాద్రి, రమేష్ నాయుడు, వినోద్ రాయల్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**– యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి వి రమణ**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ ను మంగళ వారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యంగా 2008 డీఎస్సీ ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులకు సీనియారిటీ సవరిస్తూ గతంలో ఉత్తర్వులు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో డీఎస్సీ 2008 ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులందరికీ కూడా వారి వార్షిక ఇంక్రిమెంట్ తేదీని జూన్ మాసంలో మంజూరు చేసే విధంగా సవరణ ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని, 2025 ఏప్రిల్ మాసంలో 10వ తరగతి మూల్యాంకన విధులలో పాల్గొన్న సిబ్బందికి సోషల్ సబ్జెక్టు నందు పాల్గొన్న సిబ్బందికి రెమ్యూనరేషన్ మంజూరు చేయబడలేదు సత్వరమే మంజూరు చేయాలని, మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేస్తే నాణ్యమైన బియ్యాన్ని ప్రస్తుతం క్లస్టర్ పాయింట్లకు తరలిస్తున్నారని



అలా కాకుండా నేరుగా పాఠశాలలకు పంపిణీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వెంటనే జిల్లా సివిల్ సప్లై అధికారులతో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడి బియ్యాన్ని నేరుగా పాఠశాలలకు సరఫరా చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రెడ్డప్ప నాయుడు, ఎన్.మణిగండన్,కే సదాశివరెడ్డి, సహాధ్యక్షులు డి. ఏకాంబరం, జిల్లా కార్యదర్శులు ఎం పార్థసారథి, నాయకులు సాధన కుమార్, రవీంద్ర, రమేష్ నాయక్, రంజిత్ కుమార్, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలిక భవిష్యత్తుకు భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** గిరిజన బాలికకు భరోసా కల్పిస్తూ ఆమె భవిష్యత్తుకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మానవతా దృక్పథంతో సహాయం అందించారు.

తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామానికి చెందిన పూజ అనే 10 సంవత్సరాల గిరిజన బాలిక ఈ నెల 3వ తేదీన కనబడకుండా పోయిన ఘటనను జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ చారి రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల చురుకైన చర్యలతో గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీ కనుగొని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలిక కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఐఏఎస్., జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., బాలిక పూజ, ఆమె సోదరుడు వెంకటేశులు మరియు కుటుంబ సభ్యులను కలుసుకుని వారి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి ?50,000 చొప్పున మొత్తం ?1,00,000 ఫిక్స్ డిపాజిట్ అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అలాగే గురుకుల పాఠశాలలో ఉచిత విద్య, వసతి





కల్పించేందుకు ట్రైబల్ వెల్ఫేర్ పీడీ రాజా సోము బీసీ వెల్ఫేర్ పీడీ ఎం. భరత్ కుమార్ రెడ్డి తగిన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పిల్లలకు ?10,000 నగదు సహాయం అందించడంతో పాటు నూతన వస్త్రాలను అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి నానమ్మ పొల్లమ్మ, తాతయ్య పోలయ్యకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేశ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ పర్లేదనిపించింది..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా నూతన సిలబస్లో మంగళవారం జరిగిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్ పేపర్-1 ప్రశ్నాపత్రం క్లిష్ట తరంగా లేదని పేపర్ పర్లేదనిపించిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. 1, 2మార్కుల ప్రశ్నలు బేసిక్స్ పై ఎక్కువగా అడిగారని, 4, 8మార్కుల ప్రశ్నలు చాలా వరకు తికమక పెట్టకుండా నేరుగా సంధించారని, సాధారణ విద్యార్థి సైతం మంచి మార్కులు స్కోర్ చేసేందుకు అవకాశం ఉందని అధ్యాపకులు విశ్లేషించారు. ప్రశ్నలు ఎక్కువగా ప్రాబ్లమెటిక్ కోణంలో ఇవ్వకుండా విద్యార్థులు జవాబు చేయగలగేలా ఇచ్చారని వెల్లడించారు. జిల్లాలో 84 పరీక్షా కేంద్రాలలో 24736 మంది పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 24307 మంది హాజరయ్యారని, 429 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఓ తెలిపారు. బుధవారం సెకండ్ ఇయర్ విద్యార్థులకు కామర్స్ పేపర్-2 పరీక్ష జరగనుంది.

## నిరుద్యోగులకు ఉపాధిపై నైపుణ్య శిక్షణ



**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండలమునందు నవంబరు/2025 సం, నుండి సిబిఎన్ కమ్యూనిటీ ద్వారం బాసిడ్ నెట్స్ సర్వే నిర్వహించి సుమారు 2000 మంది నిరుద్యోగ యువతను గుర్తించడమైనది. వీరికి రాష్ట్ర ముఖ్యమంత్రుల వారి ఆదేశాను సారం వీరికి పి ఎం కె వి వై ప్రధాన మంత్రి కౌసల్ వికాస్ యోజన పథకం క్రింద వీరికి తగు నైపుణ్య శిక్షణ అందించి, కుప్పం నియోజకవర్గములో ఏర్పాటవుతున్న వివిధ కంపెనీలలో వీరికి ఉపాధి కల్పిస్తారని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు కావున ఔత్సాహికులు రేపటి నుండి(11.03.2026) మండల సచివాలయం,శాంతిపురం నందు జరిగే నమోదు కార్యక్రమము నందు తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా తెలియజేశారు.

## నారాయణలో కిడ్స్ సామర్థ్యంపై పరీక్షలు

**గూడూరు, మేజర్న్యూస్** నారాయణ ఇంటిగ్రేటెడ్ పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపెంపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ తులసి తెలిపారు. మంగళవారం గూడూరు పట్టణ షిరిడి సాయి నగర్లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ఈ కిడ్స్ విభాగంలో ఎస్ఎల్సి 2 (స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్) (విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుట) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని వాటిని అవగాహన చేసుకుని ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాలతో తల్లిదండ్రులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం వల్ల పూర్వ దశ స్థాయి నుండి విద్యార్థులకు వినికిడి నైపుణ్యం, అవగాహన శక్తి, స్పష్టంగా మాట్లాడే ధైర్యం ఆత్మవిశ్వాసం పెరగడం, నేర్చుకున్న విషయాన్ని ఇతరులకు సులభంగా వివరించే వ్యక్తీకరణ నైపుణ్యాలు, కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులకు చిన్నదశ నుండి అనర్గళంగా మాట్లాడుతూ సభాకంపం లేకుండా ఉండగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లల చదువుపై మరింత ఆసక్తి చూపుతూ వారి అభ్యసనలో పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజిఎం రియాజ్, ఏఓ పద్మయ్య, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ పుష్పలత, వైస్ ప్రిన్సిపాల్ భారతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నాయుడుపేటలో 17న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

### ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ




**నాయుడుపేట, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నాయుడుపేట నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు. మంగళవారం నాయుడుపేట సమీపంలోని బిరిదవాడ వద్ద ఉన్న టిడ్కో గృహ సముదాయాలను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశామని, ఉగాది పండుగ కానుకగా ఈ నెల 17న లబ్ధిదారులకు వీటిని అందజేయనున్నట్లు తెలిపారు.నియోజకవర్గవ్యాప్తంగా పూర్తి చేసిన సుమారు 1500 టిడ్కో ఇళ్లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేస్తారు.నాయుడుపేట మరియు సూళ్లూరుపేట పట్టణాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహాలను కూడా ముఖ్యమంత్రి ఆవిష్క రించే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మౌలిక సదుపాయాలు: గృహ సముదాయాల వద్ద గ్రీనరీ, ఓపెన్ జిమ్, పార్కులు మరియు పాఠశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రీనరీ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మందా సుగుణమ్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి నియోజకవర్గానికి వస్తున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజలుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ,హౌసింగ్ అధికారులు మరియు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలి..

### దుగ్గరాజుపట్నం పోర్టుతో వేలాది కుటుంబాలకు ముప్పు
### తహశీల్దార్కు వినతిపత్రం సమర్పించిన తూపిలిపాలెం గ్రామస్థులు




**వాకాడు, మేజర్ న్యూస్** ప్రతిపాదిత దుగ్గరాజుపట్నం పోర్టు నిర్మాణంతో తమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకుని మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలని తూపిలిపాలెం గ్రామస్థులు డిమాండ్ చేశారు. మంగళవారం తూపిలిపాలెం పెద్దకాపు, జెమిని కొత్తపాలెం మాజీ సర్పంచ్ ఆర్మేటి మహేంద్ర ఆధ్వర్యంలో మత్స్యకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి తహశీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్మేటి మహేంద్ర మాట్లాడుతూతరతరాలుగా సముద్రవేటపైనే ఆధారపడి జీవిస్తున్న వేలాది మత్స్యకార కుటుంబాలకు పోర్టు నిర్మాణం శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టు రాకవల్ల సముద్రంలో వేట సాగించే అవకాశం ఉండదని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. కేవలం నామమాత్రపు పరిహారంతో సరిపెట్టకుండా, మత్స్యకారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శాశ్వత జీవనోపాధి మార్గాలను చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలను సావధానంగా విన్న తహశీల్దార్, వారి వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. తమ గోడును ప్రభుత్వ పెద్దలకు చేరవేసి, పోర్టు వల్ల నష్టపోయే ప్రతి కుటుంబానికి బాసటగా నిలవాలని గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమంలో మధ్యకాపు పామంజి గోవిందయ్య, చిన్నకాపు వావిల్ల సుబ్రహ్మణ్యం మరియు తూపిలిపాలెం గ్రామస్థులు , తదితరులు ,పాల్గొన్నారు.

# తిరుపతిలో వాహనాల తనిఖీ..



**తిరుమల మేజర్ న్యూస్,** తిరుపతి మోటార్ వాహన తనిఖీ అధికారులు మరియు తిరుమల ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తిరుమల ఘాట్ రోడ్డుకు ప్రవేశ ద్వారం అయిన అలిపిరి టోల్ గేట్ వద్ద శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు తిరుపతి మోటార్ వాహన తనిఖీ అధికారులు మరియు తిరుమల ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అధిక శబ్దం చేసే మార్పు చేసిన సైలెన్సర్లు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి తనిఖీలు నిర్వహించారు. అధికంగా శబ్ద కాలుష్యాన్ని వెలువరిస్తున్న జీపులు మరియు ఇతర రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం ప్రకారం వాహనాల్లో అనుమతించిన డెసిబెల్స్ పరిమితిని మించిపోయే విధంగా శబ్దం చేసే సైలెన్సర్లు ఉపయోగించడం నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా చట్టంలోని సెక్షన్ 190(2) ప్రకారం ఈ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ హరి ప్రసాద్ తెలిపారు.తిరుమల వంటి ఆధ్యాత్మిక ప్రాంతంలో అధిక శబ్దం భక్తులకు మరియు స్థానిక ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు పర్యావరణానికి కూడా హానికరం అవుతుందని ఈ నేపథ్యంలో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీల సమయంలో అనుమతించిన ప్రమాణాలకు విరుద్ధంగా మార్పులు చేసిన సైలెన్సర్లు ఉన్న వాహనాలను గుర్తించి, వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన చోట్ల జరిమానాలు విధించారు. అలాగే వాహనదారులు తమ వాహనాలను మోటార్ వాహన చట్టం ప్రకారం నిర్వహించుకోవాలని సూచించారు. శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా వాహన నియమాలను పాటించి సహకరించాలని కోరారు. ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా తిరుపతి మరియు తిరుమల ప్రాంతాల్లో కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో రవాణా వాహనాలపై 25 వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. అపరాధ రుసుముగా 1,50,000 వసూలు చేయడం జరిగింది.ఈ తనిఖీలలో తిరుమల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, మోహన్ కుమార్ ,రమణ నాయక్, అతికానాజ్ , స్వర్ణలత, ప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

# పాఠశాలల దుస్థితిపై సివిల్ ఇంజనీర్ ఆగ్రహం

## రాజకీయాలకు అతీతంగా ఊరి బాగు కోసం కదలాలి
## ఆముదాలపాడు పాఠశాల, ఆసుపత్రిని సందర్శించిన మురళీకృష్ణారెడ్డి



**వాకాడు, మేజర్‌న్యూస్** ప్రభుత్వ నిధులు మంజూరవు తున్నా అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్ల విద్యా నిలయాలు అధ్వాన్నంగా మారుతున్నాయని సివిల్ ఇంజనీర్, సామాజికవేత్త గుండాల మురళీకృష్ణారెడ్డి మండిపడ్డారు. మంగళవారం వాకాడు మండలంలోని ఆముదాలపాడు గ్రామస్తుల విన్నపం మేరకు ఆయన అక్కడి ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**నాసిరకం పనులు.అపరిశుభ్ర వాతావరణం**

పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించిన మురళీకృష్ణారెడ్డి, అక్కడి దుస్థితిని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు ఉన్నా పనులు నాసిరకంగా చేయడం, సగం పనులు పూర్తి చేసి వదిలేయడం వల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రయోజనం కలగడం లేదు" అని విమర్శించారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, అపరిశుభ్రమైన మరుగుదొడ్లను చూసి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలను ఇలాంటి స్థితిలో ఉంచడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు.

**-అభివృద్ధిలో రాజకీయాలు వద్దు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని, ఊరి అభివృద్ధి విషయంలో అందరూ ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. తాగునీరు, విద్య, వైద్యం వంటి కనీస వసతుల కల్పనలో రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి చదువుల గురించి, పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆత్మీయంగా ఆరా తీశారు.గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రౌతు వెంకటరమణయ్య, కృష్ణయ్య, ఏం బేటి దొరస్వామి. కోటయ్య, మనోహర్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు సామాజిక, ఆర్థిక, విద్య అన్ని రంగాల్లో రాణించాలి

## ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్తను చేయాలన్నదే నేడు బాబు లక్ష్యం
## ఈ - సైకిళ్ళు, బ్యాంకు లింకేజీ రుణాల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు మేజర్ న్యూస్** ఆర్థికంగా సామాజికంగా పురుషులతో సమానంగా మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రానిక్ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే నేడు చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకొని విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలుసామాజిక,ఆర్థిక,రాజకీయ, విద్యా రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే రాష్ట్ర దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా సుస్థిరంగా ఉన్నపుడే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.రాబోయే ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి అభివృద్ధి,సంక్షేమానికి అనంతరం మున్సిపల్ పరిధిలోని 508 స్వయం సహాయక సంఘ గ్రూపులకు రూ.69.10 కోట్ల బ్యాంక్ లింకేజి, సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 75 మందికి రూ. 1.65 కోట్లు, ఇద్దరు లబ్ధిదారులకు ఉచితంగా ఎగ్ కార్ట్స్ ను ఆయన పంపిణి చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీకి చెందిన 258 మంది లబ్ధిదారులకు ఈ-సైకిళ్లను ఆయన అందజేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఇలా ఉండగా అసెంబ్లీ సమావేశాల కారణంగా ఈ నెల 8న మహిళా దినోత్సవం రోజున ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆ వేడుకను ఈ సందర్భంగా జరుపుకున్నారు. దీంతో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, డిఆర్డిఏ పీడి శ్రీదేవిల ఆధ్వర్యంలో గ్రూప్ మహిళలు కేక్ ను కట్ చేసి వేడుక జరుపుకున్నారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న ఆర్పీలు, మున్సిపల్ సిబ్బందిని ఈ సందర్భంగా వారు సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి,మెప్మా అధికారి బాబా, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజు, కిరణ్, బిఆర్సి కుమార్, క్రిష్ణ మూర్తి,మదన్, శ్రీధర్, భాస్కర్ యాదవ్, సుధాకర్, డైరెక్టర్ నదీమ్, మేదర వెంకటరమణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో 17న టిడ్కో ఇళ్లను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



**నాయుడుపేట, మేజర్ న్యూస్** ఈ నెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా నాయుడుపేట నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం



సాయంత్రం నాయుడుపేట మండలంలోని టిడ్కో ఇళ్ల ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్లను ప్రారంభించేందుకు రానున్నారని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు హెలిప్యాడ్, సభా స్థలాలను పరిశీలించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు శానిటేషన్, మొక్కలు నాటడం, విద్యుత్, ఆర్ ఉ బి మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై ఎంపీపీ విడుదల మాధవరెడ్డి ఆగ్రహం..



**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్..** తిరుపతి రూరల్ మండల పరిధిలో అధికారులు ప్రోటోకాల్‌ను పాటించకుండా సమావేశాలు నిర్వహిస్తున్న తీరు పట్ల తిరుపతి రూరల్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు తెలియకుండా సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల గౌరవం దెబ్బతింటోందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల పరిధిలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం, పనులపై ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత అని సూచించారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా కొంతమంది అధికారులు ప్రోటోకాల్‌ను నిర్లక్ష్యం చేయడం విచారకరమని ఎంపీపీ అన్నారు. గతంలో జరిగిన మండల సమావేశాల్లోనూ ఇదే అంశాన్ని పలుమార్లు ప్రస్తావించినప్పటికీ అధికా రులు పెద్దగా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీల్లో రోడ్లు, బోర్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు సంబంధిత సర్పంచ్‌లు, ఎంపీటీసీలను సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి పనులు నిర్వహించడం వల్ల గ్రామాల్లో అపార్థాలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. కొన్ని పంచాయతీల్లో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ స్థానిక సర్పంచ్‌లకు సరైన సమాచారం ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామ పంచాయతీ తీర్మానం (రిజల్యూషన్) లేకుండానే పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. గతంలో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉన్న సమయంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లెలో అభివృద్ధి పనులు చేసినట్లు, ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని స్వగ్రామమైన పులివర్తివారిపల్లెలో కూడా పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీపీ విడుదల మాధవరెడ్డి గుర్తు చేశారు. మండల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎంపీపీ అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సర్పంచ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రక్కన ఉన్న చింత చెట్లు నరికివేత



**పలమనేరు మేజర్ న్యూస్** చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చింతమాండ్లను కొంతమంది అక్రమార్కులు రాత్రికి రాత్రే కోసి వేయడం పరిపాటిగా మారింది. మొదుల్ల పైన మట్టిని పోసినారు. ఎవరు కూడా గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉంటుంది. పలమనేరు పెద్ద చెరువు కట్టపై ఉన్న ఎన్నో ఏళ్ల నాటి చింత చెట్లను కోసి వేసినారు. ఈ విషయాన్ని ఆర్ అండ్ బి ఏ ఈ ఆది కేశవులను వివరణ కోరగా.. ఆ చింతమాండ్లను ఎవరు కోశారో తన దృష్టికి రాలేదని తెలిపారు. తాను ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. చింతమాండ్లను ఎవరు కోశారో తెలియదన్నారు. తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## తిరుపతి స్మార్ట్ సిటీ పురోగతిపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి స్మార్ట్ సిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి, అమలులో ఉన్న ప్రాజెక్టులు చేపట్టాల్సిన తదుపరి కార్యక్రమాలపై ఈ సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పరిధిలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా అమలు చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నగరాభివృద్ధికి దోహదపడే మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టుల అమలు జరగాలని తెలిపారు. అదేవిధంగా స్మార్ట్ సిటీ కింద చేపడుతున్న పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అమలు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తిరుపతి ఎస్.పి. ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, స్మార్ట్ సిటీ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పివి వ్యాక్సిన్

**శాంతిపురం మేజర్ న్యూస్:** హెచ్ పివి వ్యాక్సిన్ ఆడపిల్లలకు వేయటం వలన గర్భాశయం నందు క్యాన్సర్ నివారించవచ్చునని రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివ కుమారి తెలియజేశారు. మంగళవారం రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టిడిపి నాయకులు వైద్యాధికారి డాక్టర్ శివకుమారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఈ వాక్సిన్ వల్ల ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ ను నివారించ వచ్చు అని తెలిపారు. వాక్సిన్ వేసుకున్నవారికి తేలిక పాటి జ్వరం వస్తుందని రెండు రోజులకు పూర్తిగా తగ్గిపోతుందని పిల్లల తల్లితండ్రులకు తెలిపారు. ఎటువంటి భయాలు పడకుండా 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వాక్సిన్ రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెస్కో డైరెక్టర్ బసవరాజు, యూనిట్ ఇంచార్జ ఆర్ఎస్ మని, పార్టీ ప్రెసిడెంట్ జయరాజ్, పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య,వైద్య సిబ్బంది వెంకటరమణ,మంజుల, హైమావతి ,ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చైన్ స్నాచర్ల వచ్చేసారు

**– మహిళ మెడ నుంచి 30 గ్రాముల బంగారు లాక్కెళ్ళిన చైన్ స్నాచర్ల**
**– పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చైన్ స్నాచర్ల వెదురుకుప్పం మండలంలో కన్నేశారు. పనిలో భాగంగా మంగళవారం ఓ మహిళ మెడ నుంచి సుమారు 30 గ్రాములు పైగా బంగారుచైన్ లాకెళ్లిన సంఘటన వెదురుకుప్పం మండలం నల్లవెంగనపల్లి సచివాలయం పరిధిలో జరిగింది. బాధితురాలు కథనం మేరకు వివరాలు ఇలా. మండలంలోని నల్లవెంగనపల్లి సచివాలయం ఎదురుగా పెనుమూరు-పాత గుంట రహదారి పక్కన అమృత అనే మహిళ చిన్న చిల్లర కొట్టును నడుపుతుండేది. అందులో భాగంగా మంగళవారం అమృత చిల్లర కొట్టులో ఉండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై చిల్లర కొట్టు వద్ద ఆపారు. అందులో నుంచి ఒకరు చిల్లర కొట్టుకు వచ్చి మొదటగా వాటర్ బాటిల్ అడిగారు. తరువాత మజ్జిగ ప్యాకెట్ ను అడగగా మజ్జిగ ప్యాకెట్ ను ఫ్రిడ్జ్ నుండి వంగి తీసిస్తుండగా ఆమె మెడలోని సుమారు 44 గ్రాముల బంగారుచైన్ ను గట్టిగా లాగడంతో ఆమె కేకలు వేసి అతని చేయిని పట్టుకొనగా, అతను హెల్మెట్ తో ఆమె చేతిని గట్టిగా కొట్టి చైన్ లాక్కోవడంతో అందులో సుమారు 30 గ్రాములు పైగా బంగారు చైన్ స్నాచర్ చేతికి చిక్కడంతో, అప్పటికే ద్విచక్ర వాహనం లో సిద్ధంగా ఉన్న వ్యక్తితో పరారయ్యారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పరుగెత్తుకొని సంఘటనా స్థలానికి చేరుకోగానే వారు ద్విచక్ర వాహనంలో వెళ్లిపోయారు. జరిగిన విషయాన్ని బాధితురాలు వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప, వెదురుకుప్పం ఎస్సై నవీన్ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన విషయం మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం జరగడంతో మండలంలోని మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెదురుకుప్పం మండలంలో చైన్ స్నాచర్ల ముఠా తిష్ట వేసిందని, దీనిపై పోలీసులు నిఘా ఉంచాలని పలువురు కోరుతున్నారు.

## రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన సహదేవ రెడ్డి



**చిన్నగొట్టిగల్లు, మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ పరిశీలకులు సామకోటి సహదేవ రెడ్డి కలిశారు. నూతనంగా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిశీలకులుగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఢిల్లీలో ఎంపీ మిథున్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ ను కలిసిన వారిలో భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్, కలికిరి మండల మైనార్టీ నాయకులు బావాజీ తదితరులు ఉన్నారు.

## శబ్ద కాలుష్యాన్ని వెలువరిస్తున్న వాహనాలను తనిఖీ చేసిన అధికారులు

**– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఘాట్ రోడ్డుకు ప్రవేశ ద్వారం అయిన అలిపిరి టోల్ గేట్ వద్ద శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు తిరుపతి మోటార్ వాహన తనిఖీ అధికారులు తిరుమల ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అధిక శబ్దం చేసే మార్పు చేసిన సైలెన్సర్లు (మోదీఫైడ్ సైలెన్సర్స్) ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి తనిఖీలు నిర్వహించారు. అధికంగా శబ్ద కాలుష్యాన్ని వెలువరిస్తున్న జీపులు ఇతర రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టంలోని మోటార్ వెహికల్స్ యాక్ట్, 1988 ప్రకారం వాహనాల్లో అనుమతించిన డేసిబెల్స్ పరిమితిని మించిపోయే విధంగా శబ్దం చేసే సైలెన్సర్లు ఉపయోగించడం నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు ముఖ్యంగా చట్టంలోని సెక్షన్ 190(2) ప్రకారం ఈ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ హరి ప్రసాద్ తెలిపారు. తిరుమల వంటి ఆధ్యాత్మిక ప్రాంతంలో అధిక శబ్దం భక్తులకు స్థానిక ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు పర్యావరణానికి కూడా హానికరం అవుతుందని ఈ నేపథ్యంలో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీల సమయంలో అనుమతించిన ప్రమాణాలకు విరుద్ధంగా మార్పులు చేసిన సైలెన్సర్లు ఉన్న వాహనాలను గుర్తించి, వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన చోట్ల జరిమానాలు విధించారు. అలాగే వాహనదారులు తమ వాహనాలను మోటార్ వాహన చట్టం ప్రకారం నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణ ప్రజల సౌకర్యం దృష్ట్యా వాహనదారులు అనుమతించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని, అనధికార సైరన్ లను ఉపయోగించరాదని అధికారులు విజ్ఞప్తి చేశారు. శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా వాహన నియమాలను పాటించి సహకరించాలని కోరారు. ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా తిరుపతి తిరుమల ప్రాంతాల్లో కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో రవాణా వాహనాలపై 25 వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. అపరాధ రుసుముగా 1,50,000 వసూలు చేయడం జరిగింది. మూడు సంవత్సరాలుగా త్రైమాసిక పన్నుచెల్లించని టెంపో ట్రావెలర్ పై లక్ష రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ తనిఖీలలో తిరుమల ట్రాఫిక్ సీఏ హరిప్రసాద్, మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, మోహన్ కుమార్ ,రమణ నాయక్, అతికానాజ్ , స్వర్ణలత ప్రసాద్ వర్మ పాల్గొన్నారు

## కర్ణాటక మద్యం అక్రమ విక్రయం పై కేసులు నమోదు

**– 120 బెంగుళూరు విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం**

**శాంతిపురం మేజర్ న్యూస్ :** శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 120 బెంగుళూరు విస్కీ 90 మిల్లీలీటర్ల టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై నరేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాళ్ళబూదుగూరు గ్రామానికి చెందిన కె. శరవణ హోటల్ వ్యాపారం చేస్తూ అనుమతి లేకుండా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. అతని వద్ద నుండి 45 బెంగుళూరు విస్కీ 90 మి.లీ టెట్రా ప్యాకెట్లు ఆర్. విజయ్ వద్ద నుండి 40 బెంగుళూరు విస్కీ టెట్రా ప్యాకెట్లు,ఎం.డి. వీనిల వద్ద నుండి 35 బెంగుళూరు విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మద్యం కర్ణాటక రాష్ట్రంలోని కెంపాపురం గ్రామంలోని వైన్ షాపుల నుండి తీసుకువచ్చి అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి, రాళ్ళబూదుగూరు ప్రాంతంలో అనుమతి లేకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. ఈ ఘటనలపై రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్లు 30/2026, 31/2026, 32/2026 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేష్ అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం గా ఉండాలి

**శాంతిపురం మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని టీడీపీ మండల అధ్యక్షుడు నదిగం ఉదయ్ కుమార్ తెలిపారు. మండల పరిధి లోని కర్లగట్ట లో మంగళవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యల, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం తో పాటు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ గిరిధర్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ చంద్ర శేఖర్, వన్నియకుల క్షత్రియ స్టేట్ డైరెక్టర్ రుద్రప్ప, కుప్పం టిడిపి కార్యాలయ మేనేజర్ చలపతి మరియు పంచాయతీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

